పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
N 24 NEWS AWJA NEWS MEDIA TODAY
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 143 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 24-8-2026 పేజీలు 12 వేల 5/-

# హైదరాబాద్ వచ్చాక మాట్లాడతా

## అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణపై రేవంత్

- అండగా నిలిచిన పార్టీకి, ప్రజలకు కృతజ్ఞతలు
- 'తెలంగాణ రైజింగ్ 'ను ప్రచారం చేయండి
- లండన్‌లో తెలుగు ప్రవాసులకు పిలుపు

హైదరాబాద్: **మీడియా టుడే**
రాజకీయ కారణాలతో కేంద్ర ప్రభుత్వం తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో షెడ్యూల్ ప్రకారం బోస్టన్‌కు వెళ్లకుండా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైనట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ఈ అంశానికి సంబంధించి అన్ని విషయాలపైనా మాట్లాడతానని 'ఎక్స్' వేదికగా రేవంత్ పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు బలమైన మద్దతు తెలిపిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నానన్నారు. అలాగే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తనకు మద్దతుగా నిలిచిన తమ పార్టీకి, నాయకులందరికీ, దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పుకొంటున్నానన్నారు. గత మూడు రోజులుగా తనకు లభించిన అపారమైన మద్దతుకు తాను రుణపడి ఉన్నానని తెలిపారు. లండన్‌లో తన అన్ని సమావేశాలు, ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశానని పేర్కొన్నారు. మరోవైపు ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఐటీ శాఖ మంత్రి




శ్రీధర్‌బాబుతో కలిసి లండన్‌లోని తెలుగు ప్రవాసులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై వారితో చర్చించిన ముఖ్యమంత్రి.. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారిని కోరారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను బలంగా ప్రచారం చేయడంతోపాటు రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని తెలుగు ప్రవాసులను ముఖ్యమంత్రి కోరినట్లు సీఎం కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

## తుర్కియే మిలిటరీ విమానాల్లో డ్రోన్స్ తరలింపు?



**న్యూఢిల్లీ, ఆగస్టు 23 : మీడియా టుడే**
గత కొన్ని రోజులుగా తుర్కియే దేశ మిలిటరీ విమానాలు పాక్‌కు రాకపోకలు సాగిస్తుండటం పలు సందేహాలు లేవనెత్తుతోంది. తుర్కియే పాక్‌కు డ్రోన్స్‌ను సరఫరా చేస్తోందా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత 60 గంటల్లో పలు తుర్కియే మిలిటరీ విమానాలు రావల్పిండికి సమీపంలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌కు, కరాచీలోని మస్రూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌కు వచ్చి వెళ్లాయి. ముఖ్యంగా రవాణాకు ఉపయోగించే సీ–130 హర్క్యులీస్ విమానాలు ఈ రాకపోకలు సాగించాయి. అయితే, ఇవి సాధారణమైన రాకపోకలు కావని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. డ్రోన్స్, ఇతర గగనతల రక్షణ వ్యవస్థలను తుర్కియే పాక్‌కు పంపించి ఉండొచ్చని సమాచారం. పాక్ తన వైమానిక దళాన్ని ఆధునికీకరించేందుకు ప్రయత్నిస్తోంది. అధిక సంఖ్యలో డ్రోన్స్, ఇతర ఆయుధాలను సమకూర్చుకుంటోంది. ఇప్పటివరకూ తుర్కియే పాక్‌కు బైరక్తార్ టీబీ2 డ్రోన్స్‌ను సరఫరా చేస్తూ వచ్చింది. మధ్యశ్రేణి ఎత్తున ప్రయాణించే ఈ డ్రోన్స్ టాక్టికల్ దాడులకు వినియోగిస్తారు. ఈ డ్రోన్స్‌తో ఉక్రెయిన్ రష్యాను టార్గెట్ చేసింది. రష్యా ఆర్టిలరీ, నౌక దళాలను ధ్వంసం చేసింది. డ్రోన్స్‌తో పాటు హెచ్‌క్యూ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను పాక్‌కు సరఫరా చేసి ఉండవచ్చన్న అనుమానం వ్యక్తం అవుతోంది. ఇదే నిజమైతే పాక్ డ్రోన్ దాడుల సామార్థ్యాలు భారీగా పెరుగుతాయని నిపుణు లు చెబుతున్నారు. దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పాక్ తన డ్రోన్‌లను సమకూర్చుకునేందుకు తొలి ప్రాధాన్యం ఇస్తోంది. తుర్కియే, సౌదీ అరేబియాలతో కుదిరిన రక్షణ రంగ సహకార ఒప్పందంలో భాగంగా పాక్ ఈ అత్యాధునిక ఆయుధాలను సమకూర్చు కుంటోంది.

## మహిళను చంపి.. శరీర భాగాలతో బిర్యానీ!

**చెన్నై, ఆగస్టు 23 మీడియా టుడే**
ఈ నెల మొదట్లో చెన్నై నుంచి ఆగ్రాకు వెళ్లిన రైలులో ఓ సూట్‌కేసులో మహిళ శరీర భాగాలను గుర్తించిన కేసును పోలీసులు ఛేదించారు. దర్యాప్తులో ఈ కేసుకు సంబంధించి భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు అనుమానితులు చెన్నైలో వారు అద్దెకు తీసుకున్న ఇంట్లోనే మహిళను హత్య చేసి.. మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఉంటారని ప్రాథమికంగా తేలింది. శుక్రవారం ఆ ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా.. కొన్ని శరీర భాగాలు బిర్యానీ వండేందుకు ఉపయోగించే పెద్ద పాత్రలో ఉండడాన్ని చూసిన పోలీసులు అవాక్కయ్యారు. ఆ ఇల్లంతా రక్తపు మరకలు ఉండడాన్ని గుర్తించారు. ఆ వంట పాత్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని ఆధారాల కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. శరీర భాగాలను పోస్టుమార్టం నిమిత్తం పంపించారు.

## 22ఏ పై రేవంత్‌రెడ్డి, పొంగులేటి కుమ్మక్కు

**తప్పు చేయకపోతే రాత్రికి రాత్రే జాబితాను తొలగించారేం?**

**ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించాలి: హరీశ్**


హైదరాబాద్, ఆగస్టు 23 మీడియా టుడే
అన్యాయంగా ప్రైవేటు భూములను, పేదల భూములను 22ఏ



నిషేధిత జాబితాలో పెట్టారని, కేవలం కమీషన్ల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి కుమ్మక్కయ్యారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు ఆరోపించారు. నిషేదిత జాబితా నుంచి ప్రైవేటు భూములను తొలగించాలంటే ఆ భూమి విలువలో 30 శాతం కమీషన్ అడుగుతున్నారని, ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ హైకమాండ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్ తిరుమలా మిడోస్ కాలనీలో జరిగిన 22ఏ బాదితుల సభలో మాజీ మంత్రి మల్లారెడ్డితో కలిసి హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కమీషన్ల ప్రభుత్వం, అరాచక ప్రభుత్వం కొనసాగుతోందని, ప్రభుత్వ భూములను అమ్ముకుంటు న్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములను గుంజుకుంటున్నారని ఆరోపించారు. అధికారులు తప్పు చేశారంటున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటిలు సంబంధిత అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని నిలదీశారు.

## ఇరాన్ ముందున్న మంచి మార్గం అదొక్కటే

**అధ్యక్షుడు పెజెష్కియాన్**



**న్యూఢిల్లీ, ఆగస్టు 23 మీడియా టుడే:**
పశ్చిమాసియాలో శాంతిస్థాపన కోసం యూఎస్‌తో గతంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ముందుకు సాగడమే తమ ముందు ఉన్న గొప్ప మార్గమని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ తెలిపారు. అవగాహన ఒప్పందం గడువు గత వారమే ముగిసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై ఆంక్షలకు మద్దతు ఇచ్చే పొరుగు దేశాలకు చుక్కలు చూపిస్తామని ఇరాన్ టాప్ భద్రతా అధికారి వార్నింగ్ ఇచ్చిన తరుణంలో పెజెష్కియాన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. యుద్ధం, ప్రశాంతత రెండూ లేని నేటి స్థితి నుంచి బయటపడేందుకు యూఎస్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒక్కటే తమ ముందున్న మంచి మార్గమాని పెజెష్కియాన్ అన్నారు. ఆ ఒప్పందంలోని ఏ ఒక్క అంశం ఇరాన్‌ను లొంగిపోయినట్టుగా చూపించట్లేదని భరోసా ఇచ్చారు. సుప్రీం లీడర్ ఎంపిక చేసిన విధానాలు, మార్గంలోనే తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. యుద్ధ వాతావరణం కారణంగా ఇరాన్‌లో విదేశీ పెట్టుబడులు నిలిచిపోయాయని చెప్పారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని 60 రోజుల్లోపు కట్టిపెట్టేలా చర్చలు జరిపేందుకు యూఎస్, ఇరాన్‌లు గతంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ తరువాత పరస్పర ఆరోపణలు చేసుకుంటూ ఒప్పందాన్ని పక్కనపెట్టేశాయి. ఇదిలా ఉంటే, యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ సోమవారం ఇరాన్‌పై మరిన్ని ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్‌ను ఆర్థికంగా ఏకాకిని చేసేందుకు మునుపెన్నడూ చూడని స్థాయిలో ఆంక్షలు ఉండబోతున్నాయన్న వార్తలు వస్తున్నాయి. ఇక చర్చలను పునఃప్రారంభించేందుకు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా సోమవారం ఇరాన్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది.

## ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని తెలియజేయాలి: కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 23: మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరభేరీ పేరిట నిరసన కార్యక్రమాలు చేపడుతుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సమరభేరీలో భాగంగా సెప్టెంబర్ 2వ తేదీన నుంచి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 420 హామీలు,13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. 'బాకీ కార్డుల'తో కాంగ్రెస్ హామీలను ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజల్లోకి తీసుకెళ్ళనుంది. గ్రామ గ్రామాన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని తెలియజెప్పాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. 100 రోజుల్లో అమలు చేస్తామన్న హామీలేవీ ఈ రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదని పార్టీ నేతలకు కేటీఆర్ వివరించారు.

**కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోవడం ఖాయం: హరీశ్ రావు**
22ఏ జాబితాను వెంటనే రద్దు చేయకపోతే తెలంగాణ అసెంబ్లీని స్తంభింపజేస్తామని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. ఆదివారం బోడుప్పల్‌లో 22 ఏ బాధితులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అలాగే సచివాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ప్రజల ఆస్తులు లాక్కుంటే కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోవడం ఖాయమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రాన్ని అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే రాహుల్ గాంధీ చోద్యం చూస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 శాతం కమీషన్ల కోసమే పక్కా రిజిస్టర్డ్ ఇళ్లను నిషేధిత జాబితాలో సర్కారు పెడుతుందని చెప్పారు. భూభారతి పోర్టల్ నుంచి 22ఏ జాబితాను రాత్రికి రాత్రే ఎందుకు మాయం చేశారు? అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిని వెంటనే పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్..



**హైదరాబాద్, ఆగస్టు 23: మీడియా టుడే**
ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇదే కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను ఇప్పటికే ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కారుమూరి సునీల్ కూడా ఉన్నారు. నిందితులందరూ వైసీపీ హయాంలో ఏపీ లిక్కర్ రవాణాలో అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన..

**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీనివాసరావు**



**హైదరాబాద్, ఆగస్టు 23: మీడియా టుడే**
తెలంగాణలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జనసేన పార్టీ ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి డాక్టర్ గడల శ్రీనివాసరావును అభ్యర్థిగా ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఎన్నికలకు ఇతర పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించడం ద్వారా జనసేన రాజకీయంగా ముందడుగు వేసింది. గతంలో వైద్య, ఆరోగ్య శాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించిన గడల శ్రీనివాసరావును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని పార్టీ నేతలు నేమూరి శంకర్ గౌడ్, రామ్ తాళ్లూరి జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం పలు అంశాలను పరిశీలించిన అనంతరం గడల శ్రీనివాసరావు పేరును ఖరారు చేసినట్లు జనసేన ప్రకటించింది.

## నిజామాబాద్ అభివృద్ధే ధ్యేయం..

**అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం: మహేశ్ కుమార్ గౌడ్**





**నిజామాబాద్, ఆగస్టు 23:** జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే తపనతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాల తీసుకొచ్చామని, ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లింబాద్రి గుట్టపై గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు నిజామాబాద్ జిల్లాకే మంజూరు చేశామని చెప్పారు.

## ఒడిశా తీరానికి సమీపంలో కార్గో నౌక మునక

### 22 మంది గల్లంతు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 : మీడియా టుడే**
పనామా జెండాతో ప్రయాణిస్తున్న కార్గో నౌక బంగాళాఖాతంలో మునిగిపోయింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 240 నాటికల్ మైళ్ల దూరంలో శనివారం ఈ ప్రమాదం జరిగింది. నౌకలో మొత్తం 24 మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం సమాచారం అందిన వెంటనే భారత కోస్ట్ గార్డ్, నేవీ సంయుక్తంగా గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటివరకు ఇద్దరిని సముద్రంలో నుంచి రక్షించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది ఎంవీ ఓషన్ విన్నర్ అనే ఈ నౌక ఆగస్టు 20న రాత్రి సుమారు 10.42 గంటలకు పారాదీప్ నుంచి బయలుదేరింది. ఒడిశా నుంచి సింగపూర్‌కు వెళ్తున్న ఈ నౌకలో 72,100 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఉన్నట్లు అధికారులు తెలిపారు. నౌకలో ఉన్న 24 మంది సిబ్బందిలో 20 మంది చైనా, ముగ్గురు మయన్మార్, ఒకరు బంగ్లాదేశ్‌కు చెందినవారు ఉన్నారు. ఆగస్టు 22న ఉదయం 11.48 గంటలకు ఎంవీ ఓషన్ విన్నర్‌తో సంబంధాలు తెగిపోయినట్లు శ్రీ విజయపురంలోని




సముద్ర రక్షణ సమన్వయ కేంద్రానికి సమాచారం అందింది. నౌకను నిర్వహిస్తున్న సంస్థ నుంచి సమాచారం అందడంతో అధికారులు వెంటనే రక్షణ చర్యలను ప్రారంభించారు. నౌక మునిగినట్లు నిర్ధారణ కావడంతో భారత కోస్ట్ గార్డ్, నేవీ సంయుక్తంగా భారీ రక్షణ చర్యలు చేపట్టాయి. కోస్ట్ గార్డ్‌కు చెందిన వరద్, అన్మోల్ నౌకలను గాలింపు కోసం పంపించారు. శ్రీ విజయపురం నుంచి విజిత్ నౌకను కూడా సహాయక చర్యలకు మోహరించారు. సమీపంలో ప్రయాణిస్తున్న ఇతర నౌకలను సైతం అప్రమత్తం చేసి రక్షణ చర్యల్లో సహకరించాలని కోరారు.

# రాష్ట్రంలోఖాళీగాఉన్న20వేలకానిస్టేబుల్ పోస్టులనుభర్తీ చేయాలి

## ఏఐవైఎఫ్.జిల్లాసహాయకార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్



**నేలకొండపల్లి ఆగస్టు 23 మీడియట్ టుడే ప్రతినిధి**
రాష్ట్రంలో దాదాపు20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టుల కుమాత్రమేనోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపు కోవాలని చూస్తుం దని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఖాళీగా ఉన్నఅన్ని కానిస్టేబుల్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రములోని కర్నాటి కృష్ణయ్య భవనంవద్ద. యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర3వ మహాసభల పోస్టర్నుఈసందర్భంగావిడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. వేలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అరకొరగా నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగులను ఆశల పల్లకిలోకి నెట్టేస్తుందని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ శాఖల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో భర్తీ చేయకుండా పరిమిత సంఖ్యలో పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్లు ఇవ్వడం వల్ల నిరుద్యోగులకు తీవ్రఅన్యాయం జరుగుతోందన్నారు.ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోసుమారు9వేల మంది ఉద్యోగ విరమణ పొందుతున్నప్పటికీ,ఆ స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఖాళీ పోస్టులన్నింటినీ గుర్తించి, ఒకేసారి నియామక ప్రక్రియ చేపట్టాలని కోరారు.ఉద్యోగాల కోసంయువతలక్షలరూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ,నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన చెప్పారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన విమర్శించారు. కేంద్రంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ నేటికీ అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులు, నిరుద్యోగులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.యువత, నిరుద్యోగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ తహసిల్దార్ ఆఫీస్ రాజకీయ అడ్డాగా మారిందా

**ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన తహసిల్దార్ కిరణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం డిమాండ్**

**నారాయణఖేడ్ న్యూస్:**
సిర్గాపూర్ రెవెన్యూ మండల తహసిల్దార్ కిరణ్ కుమార్ తన అధికారిక హోదాను పూర్తిగా మర్చిపోయి, ఒక రాజకీయ కోవర్టులా ప్రవర్తించడం సిగ్గుచేటని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో నడిచే ప్రభుత్వ కార్యాలయాన్ని, తన అధికారిక ఛాంబర్ను ఒక రాజకీయ పార్టీ అడ్డాగా మార్చడానికి ఆయనకు ఎంత ధైర్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిబంధనలను బూడిదలో పోసినట్లు చేస్తూ..అధికారిక చాంబర్ లోనే ఒక రాజకీయ పార్టీ (బీజేపీ జిల్లా మైనారిటీ మోర్చా) కార్యదర్శికి శాలువాలు కప్పి, సన్మానాలు చేయడం వెనుక ఉన్న మర్మమేమిటో తహసిల్దార్ కిరణ్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీతం తింటూ, ఒక పార్టీకి గులాంగిరి చేయడం ప్రభుత్వ ఉద్యోగ నియమావళికి పూర్తి విరుద్ధమని హెచ్చరించారు.పేద ప్రజలు, రైతులు, సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం, హక్కుల కోసం తహసిల్దార్ ఆఫీస్ చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోని ఈ అధికారి.. రాజకీయ నాయకులకు మాత్రం రెడ్ కార్పెట్ పరిచి మర్యాదలు చేయడం ప్రజాస్వామ్యానికే ఒక మచ్చ అని దుయ్యబట్టారు. ఇలాంటి పక్షపాత, చట్టవిరుద్ధమైన చర్యల వల్ల రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులకు మరియు కలెక్టర్కు చట్టపరమైన డిమాండ్లు: తక్షణ సస్పెన్షన్: ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించిన తహసిల్దార్ కిరణ్ కుమార్ను తక్షణమే విధుల్లోంచి సస్పెండ్ చేయాలి.కఠిన విచారణ: ఈ సన్మాన వ్యవహారం వెనుక ఉన్న రాజకీయ లబ్ధి, అవినీతి కోణాలపై ఉన్నత స్థాయి చట్టపరమైన విచారణ జరిపించాలి అని అన్నారు.

# కాళేశ్వరం తెలంగాణ భవిష్యత్తు రైతుల జీవనాధారం

**సి డబ్ల్యూ పిఆర్ఎస్ నివేదికతో కాళేశ్వరం పై ప్రభుత్వ కుట్రలు బయటపడ్డాయి**

**కెసిఆర్ పై అక్కస్సుతో కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేయడం లేదు..**

**ఎల్ ఈ నో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరించిన ప్రభుత్వం ప్రత్యాన్మయచర్యలు తీసుకోలేదు..**


**జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావా వసంత..**



**జగిత్యాల మీడియా టుడే - ఆగస్ట్ 23**
జగిత్యాల మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నిప్పులు చెరిగారు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ చేస్తున్న కుట్రని నిన్న సీడబ్ల్యు పిఆర్ఎస్ ఇచ్చిన నివేదికతో పటాపంచలు అయ్యాయి..నివేదికలో కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లు సక్రమంగా ఉన్నాయని,ఏడవ బ్లాక్ లో స్వల్ప లోపాలు ఉన్నట్లు పేర్కొన్నారు..మేడిగడ్డతో సంబంధం లేకుండా కన్న పెల్లి పంపు హౌస్ నుండి నీటిని ఎత్తిపోసి సాగు తాగు అవసరాలు తీర్చాలని పేర్కొంది. .కేవలం కేసీఆర్ మీద ఉన్న కస్సుతో మాత్రమే కాళేశ్వరంపై లేనిపోని అబండాలు వేశారు..రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం చేయడం తప్ప అభివృద్ధి గురించి ఏమీ తెలియదు..ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పిన అందుకు ప్రత్యనమ్య చర్యలు ఈ ప్రభుత్వం తీసుకోలేదు..కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేయకపోతే కేసీఆర్ కుటుంబానికి ఎలాంటి నష్టం లేదు..కానీ తెలంగాణ ప్రజలకు నష్టం..రేవంత్ నిజంగా పాలకుడు అయితే ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించాలి..కెసిఆర్ ప్రజా శ్రేయస్సు కోసం కేవలం మూడు సంవత్సరాల స్వల్ప కాలంలో రైతుల కోసం కాళేశ్వరం నిర్మించారు..కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయకపోతే చరిత్రహీనులుగా రేవంత్ మిగిలిపోతాడు..కెసిఆర్ పై కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసులు పెడితే హైకోర్టు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చింది..ఇకనైనా రైతుల కోసం రాజకీయాలు పక్కన పెట్టి నీటిని విడుదల చేయాలి

# ఆగస్టు28నేరాఖీపండుగపండితులస్పష్టత!

**నేలకొండపల్లి ఆగస్టు 23 మీడియా టుడే ప్రతినిధి**



శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 27 ఉదయం 9:08గంటలకుప్రారంభమై ఆగస్టు 28 ఉదయం 9:48గంటలవరకుఉండటంతో.ఈ ఏడాది రాఖీ పండుగను ఆగస్టు 28న జరుపుకోవాలని పండితులు స్పష్టం చేశారు. రాఖీ కట్టడానికి ఆగస్టు 28 ఉదయం 6:23 నుంచి 9:48 గంటల వరకు,అలాగే మధ్యాహ్నం12:14 నుంచి 1:05 గంటల వరకు(అభిజిత్ ముహూర్తం)అత్యంత శుభప్రదమైన సమయాలు. ఈ ఏడాది భద్ర కాలం సూర్యోదయానికి ముందే ముగిసిపోవడంతో ఆగస్టు 28న రోజంతారాఖీలు కట్టుకోవడానికి అనుకూలమైన సమయమని పండితులు వెల్లడించారు.

# శ్రీకర హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆర్తో వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ తాను పుట్టిన ప్రాంతం హుస్నాబాద్ అని హుస్నాబాద్ ప్రాంతంలో ఉచితంగా వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ఇట్టి క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు ఇందులో దాదాపు 250 మందిని పరీక్షించి మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ పెద్ది సాయికిరణ్. డాక్టర్ శివకృష్ణ. వంశి. రఘుపతి. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులు సొల్లేటి శంకరయ్య. కార్యదర్శి గౌరిశెట్టి రాజు కోశాధికారి బబ్బుల రవీందర్ పట్టణ యూత్ అధ్యక్షులు కంభంపాటి సందీప్. కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు బెజగం బాలకృష్ణయ్య. గీతా మందిరం అధ్యక్షులు నిర్మల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# గీతం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డికి రెండు జాతీయ మానవతా పురస్కారాలు




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 23 :**
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన జాతీయ మానవతా సదస్సు, అవార్డులు 2026లో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డి కొల్లి అందుకున్నారు. సుస్థిర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజ పరివర్తనకు ఆమె చేసిన కృషికి గాను మేఘనకు 'యంగ్ సోషల్ వర్కర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ప్రదానం చేశారు. ఆమె సంస్థ, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ (ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్), 'బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ -- సస్టైనబుల్ సోషల్ ఇంపాక్ట్' (సుస్థిర సామాజిక ప్రభావంలో ఈ ఏడాది మేటి స్వచ్ఛంద సంస్థ) పురస్కారంతో కూడా సత్కరించారు. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మినీరత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్.ఈ.సీ.ఎల్) నిర్వహించిన ఈ సదస్సు, మానవతా సేవ, దేశ నిర్మాణానికి గణనీయమైన కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించింది. గీతం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో పట్టభద్రురాలై, ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మేఘన, ఎం.ఆర్. ఫ్యూచర్ ఫౌండషన్ కు ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా పనిచేస్తున్నారు. ఆమె నాయకత్వంలో, ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ సుస్థిరత, సామాజిక న్యాయం, మానసిక ఆరోగ్యం, జీవనోపాధి ప్రోత్సాహం, సామాజిక అభివృద్ధి రంగాలలో ప్రభావవంతమైన కార్యక్రమాలను చేపట్టింది. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద క్షయవ్యాధి పోషకాహార సహాయ కార్యక్రమంతో పాటు, గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, బలహీన వర్గాలకు మద్దతు ఇచ్చే కార్యక్రమాలు కూడా దీని ముఖ్య కార్యక్రమాలలో ఉన్నాయి. ఈ రెండు జాతీయ పురస్కారాలు మేఘన వ్యక్తిగత నాయకత్వాన్ని, అలాగే ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. నిరంతర సామాజిక ప్రభావాన్ని గుర్తిస్తున్నాయి. మరింత సమ్మిళిత, సుస్థిర సమాజాన్ని నిర్మించడంలో యువత నేతృత్వంలోని కార్యక్రమాల పెరుగుతున్న పాత్రను ఇవి నొక్కి చెబుతున్నాయి.

# శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే ఆగస్టు 23**
గణపురం మండలంలోని ధర్మారావుపేటలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం ఆలయం కొరకు నిర్మాణ కమిటీ వెయ్యడం జరిగింది 23ఆగస్టు ఆదివారం రోజు శివాలయం ప్రాంగణంలో మత్స్య సహకార అధ్యక్షులు ఆకుల రాజయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ కులస్తులను సమావేశ పరచి అనంతరం కులస్తుల సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీ వెయ్యడం జరిగింది ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు సాదు కరుణాకర్ ముదిరాజ్ ప్రధానకార్యదర్శి ఆకుల క్రిష్ణ స్వామి ముదిరాజ్ సహాయ కార్యదర్శి ఆకుల రాజ్ కుమార్ ముదిరాజ్ సభ్యులుగా ఆకుల రాజయ్య ముదిరాజ్ ఆకుల సదానందం ముదిరాజ్ మాల సాంబయ్య ముదిరాజ్ ఊరడి రాజయ్య ముదిరాజ్ ఆకుల శ్రీనివాస్ (చింటూ )ముదిరాజ్ ఆకుల సంపత్ ముదిరాజ్ ఆకుల రమేష్ ముదిరాజ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది తెలిపారు

# విద్యార్థుల ఫీజుల విషయంలో పక్షపాతం చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడుతున్న బిజెపి నాయకులు

**ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి ధర్నా కార్యక్రమం చిలుకూరు మండలం నుండి**

**పెద్ద ఎత్తున స్వచ్ఛంగా తరలి వెళ్తున్న విద్యార్థులు బిజెపి మండలాధ్యక్షుడు పారెల్లి మహేష్**

**చిలుకూరు:- ఆగస్టు 23 ( మీడియా టుడే)**
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దుబిన్యాయం చేయాలి..! అది వెంటనే చేయాలిబిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రూ. 1.5 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం 2 రోజుల నిరాహార దీక్ష నిర్వహించబడుతుంది ఆగస్టు 24--25, 2026 న సమయం: ఉదయం 10:00 నుండి బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయం, నాంపల్లి, హైదరాబాద్ నందు కావున ఈ కార్యక్రమానికి సూర్యాపేట చిలుకూరు మండలం నుండి, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ప్రపంచాన్ని జయించగలిగిన శక్తి ఒక చదువుకే ఉందని అటువంటి చదువును అందించే విద్యాసంస్థలకు బకాయలు ఉంచడం సరికాదని ఇటువంటి బకాయిలు పెండింగ్లో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించాలని చూస్తుంది విద్యార్థులు తిరగబడితే ప్రభుత్వాలు కూలిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ తిప్పిరిశెట్టి బసవయ్య, బోడ అనిల్ కుమార్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రామినేని నరసింహ వర్మ, కొండ శ్రీను, పలు గ్రామ శాఖల అధ్యక్షులు బాదే మల్లికార్జున్, పాండు నాయక్, ముక్క



ఎల్లయ్య, బానోత్ సందీప్, లిక్కి మహేష్, నునావత్ నరేష్, పిట్టల కార్తీక్, యశ్వంత్, మొగిలిచర్ల నిరంజన్, పుట్టపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ




గ్రామ 26వ బూత్ నూతన అధ్యక్షులుగా శ్రీ పిట్టల సంతోష్ కుమార్ ని గ్రామ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు అందరి సమక్షంలో నియమించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి హుస్నాబాద్ మండల అధ్యక్షులు శ్రీ భూక్య సంపత్ నాయక్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్డహుస్నాబాద్ మండల ఇన్చార్జ్ శ్రీమతి తోట స్వరూప జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ బొల్లి శ్రీనివాస్ హుస్నాబాద్ మండల ఉపాధ్యక్షులు బూతుగడ్డ బాలరాజు హుస్నాబాద్ మండల ప్రధాన కార్యదర్శులు తడిసిన రత్నాకర్ రెడ్డి బైరి అరుణ్ మండల సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి గ్రామ 26వ బూతు మాజీ అధ్యక్షులు బొల్లి సుధాకర్ గ్రామ బిజెపి కార్యకర్తలు మెరుగు రవీందర్ బొల్లి గణేష్ అల్లువెల్లి రాకేష్ ఎలవేని శ్యాము జెట్టి బన్నీ బైరి సంపత్ బొల్లి పవన్ బొల్లి నాగరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# 25న జరిగే సర్పంచ్‌ల చైతన్య సదస్సును జయప్రదం చేయండి

**సర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**

**విలేకరుల సమావేశంలో పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేందర్**




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఈనెల 25న ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ లేక్ యు క్లబ్ లో జరిగే తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఖమ్మం జిల్లా సర్పంచ్ ల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుసులూరి నరేందర్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి చెందాలంటే తొలుత గ్రామాల అభివృద్ధి జరగాలని, గ్రామాలు శక్తివంతంగా స్వచ్ఛందంగా పచ్చదనంగా ఉంటేనే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. 79 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో స్థానిక సంస్థల గ్రామ పాలన రోజు రోజుకు దిగజారి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాత్మ గాంధీ తన కళ్ళలను సహకారం చేసుకునేందుకు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అందుకు అవసరమైన నిధుల కేటాయింపులు సర్పంచ్ పాలనకు కేటాయింపులు చేయాలని కోరారు. చెక్కు పవర్ గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శికి ఉండాలని, 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 243 జి లో ఆర్టికల్లోని 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాలను పంచాయతీలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో 50 శాతం నిధులను గ్రామపంచాయతీలకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రాయాల్టీ ట్యాక్సీలు ఇతర రాబడులు గ్రామ పంచాయతీలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచుల అందరికీ గౌరవ వేతనం 30 వేలు ఇవ్వాలని కోరారు. రేపు ఖమ్మం లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పిటిసిల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోడిగా వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం, ఆగస్టు 24, 2026

# కొప్పుల వేణారెడ్డి నూతన గృహ ప్రవేశం



**సూర్యాపేట, ఆగస్టు 23(మీడియా టుడే) :**
సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి నూతన గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని కొప్పుల వేణారెడ్డి పేర్కొన్నారు. తన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి స్వర్గీయ రామిరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాసేవలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, ఎల్గూరి ఇందిర వీరయ్యగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు షేక్ అబ్దుల్ కరీం, కేశవులు, మాజీ ఎంపీటీసీ ఏల్గురి వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, కెక్కిరేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 23 న్యూస్**
మన్నెగూడలోని వేద కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వెంకటాపూర్ మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి గారి అన్న కూతురు లౌక్య రెడ్డి--పృథ్వీ రెడ్డి వివాహ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్‌పేట్ డివిజన్ పెద్దబావిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన హరీష్--భరత్ కుమార్ వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజు--దీప్తి వివాహ వేడుకలో పాల్గొన్న చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 23 న్యూస్,**



మల్లాపూర్: మల్లాపూర్‌లోని సి.వై.ఆర్. లక్ష్మీ కన్వెన్షన్ హాల్‌లో ఈరోజు రాజు, దీప్తి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు సంభవించి చనిపోయిన వ్యక్తికి ఫార్మా కంపెనీ నుంచి 2.9 కోట్లు పరిహారం ఇప్పించిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీరారెడ్డి

**పెద్దవుర మండలం నల్గొండ జిల్లా, మీడియా టుడే నల్లగొండ బ్యూరో**



భూదాన్ పోచంపల్లి మండలం,దొంతిగూడెం గ్రామం పరిధిలోని కెమికల్ ఫ్యాక్టరీ ఫార్మా పరిశ్రమల్లో రియాక్టర్ ప్రేలుడు ఘటనలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,పెద్దవూర మండలం,చిన్న గూడెం గ్రామానికి చెందిన చెన్ను నాగిరెడ్డి గారు మృతి చెందారు. ఈ ఘటనకు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ,రియాక్టర్ ప్రేలుడులో అసువులు బాసిన కార్మికుడికి కెమికల్ ఫ్యాక్టరీ(ఫార్మా కంపెనీ) యాజమాన్యం మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులతో నిర్విరామంగా చర్చించి,చెన్ను నాగిరెడ్డి గారికి ఫార్మా కంపెనీ ద్వారా,బాధిత కుటుంబ సభ్యులకు 2.9 కోట్ల రూపాయలను పరిహారకంగా ఇప్పించడానికి అహర్నిశలు కృషిచేసిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జై వీరారెడ్డి. చిన్న గూడెం గ్రామం బాధితుని ఇంటికి వెళ్లి,వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,తీవ్ర వేదనతో ఉన్న వారి కుటుంబ సభ్యులను చూసి చలించి,మీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు, ఎక్కడ,ఏ ఆపద వచ్చినా మీ పెద్దన్నగా వెన్నుదన్నుగా నేనుంటాను అని ధైర్యాన్ని నింపి ఓదార్చినా స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయడం కొరకు సన్నాహక సమావేశం

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉన్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టే కార్యక్రమాలు విజయవంతం చేయడం కొరకు సన్నాహక సమావేశం. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ం+జుజీూజ)చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు, ఉపాధ్యాయ సంఘాలు మరియు అన్ని డిపార్ట్మెంట్స్ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు,పెన్షనర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యమంప్రారంభంనుంచిఉన్న వారినేఉద్యమకారులుగాప్రభుత్వంగుర్తించాలి

**హేయ్ రామ్ గయా రామ్ లను తొలగించాలి -ఎంపిక పారదర్శకంగా ఉండాలి**

**భారతరాష్ట్రసమితిట్రేడ్ యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాఅధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు**



**నేలకొండపల్లి ఆగస్టు 23 మీడియా టుడే ప్రతినిధి** తెలంగాణరాష్ట్రసాధనకోసంప్రారంభంనుంచి తెలంగాణ సిద్ధించేవరకు ఉద్యమించినఉద్యమకారులను మాత్రమేరాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి వారికి వెంటనే గుర్తింపు కార్డులుఇవ్వాలని(ఉద్యమకారుడు) కాసాని నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లిలో ఆయన మీడియట్ టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. నిజాయితీగా, స్వతంత్రంగా పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల ముందు ప్రకటించిన రాయితీలను ఇచ్చి ఉద్యమకారులకు తగిన గౌరవం ఇచ్చిఆదుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా, స్వతంత్రంగా ప్రజల తరఫున తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని. నకిలీ ఉద్యమకారులను హేయ్ రాం గయారామ్ లను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం లేని వ్యక్తులను కాకుండా,ఉద్యమ సమయంలో ప్రజల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజంగా పోరాడిన వారినే పారదర్శకమైన విధానంలో గుర్తించాలనికోరారు. ఉద్యమకారుల గుర్తింపులో ఎలాంటి రాజకీయజోక్యంలేకుండా,వారిఉద్యమ ప్రస్థానానికి సంబంధించినఆధారాలను పరిశీలించి,న్యాయబద్ధంగా గుర్తింపు ఇవ్వాలని. ఎన్నికల ముందు చెప్పినమాదిరిగా 250 గజాలస్థలం. ఇంటి నిర్మాణానికి 10లక్షల రూపాయలు. బస్సు ప్రయాణం. ఫ్రీవైద్య సౌకర్యం కల్పించాలని నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.

# బుద్ధుడు అంబేద్కర్ ఆశయాలపై చిన్నారులకు అవగాహన




**భైంసా: ఆగస్టు 23 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా పట్టణంలోని నర్సింహ నగర్‌లో ఉన్న బుద్ధ విహార్‌లో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమాన్ని బౌద్ధ సంప్రదాయాలతో నిర్వహించారు. బుద్ధ విహార్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బుద్ధ వందనాలు చేశారు. బుద్ధుని బోధనలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా మహారాష్ట్రలోని నాందేడ్‌కు చెందిన డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ అభ్యాస్ మండలి సభ్యులు బుద్ధ విహార్‌కు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా బుద్ధ మూర్తి కి అంబేద్కర్ రమాబాయి చిత్రపటాలకు పువ్వులు వేసి కొవ్వొత్తులు వెలిగించి బుద్ధ వందనలు నిర్వహించారు. అనంతరం బుద్ధుని బోధనలు, సమాజానికి ఆయన అందించిన సందేశం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి తదితర అంశాలపై కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రశ్నలు.. విజేతలకు బహుమతులుక ార్యక్రమంలో భాగంగా చిన్నారులకు బుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పలు ప్రశ్నలను అడిగారు. పిల్లలు ఉత్సాహంగా ప్రశ్నలకు సమాధానాలు చెప్పగా, సరైన సమాధానాలు చెప్పిన వారికి డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ అభ్యాస్ మండలి సభ్యులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లల్లో బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యాస్ మండలి సభ్యులు మాట్లాడుతూ బుద్ధుడు, డాక్టర్ బీఆర్ అరేద్కర్ ఎవరు, సమాజం కోసం వారు ఏం చేశారు, వారి ఆశయాలు ఏమిటి అనే విషయాలను బౌద్ధ ప్రజలతో పాటు యువత, చిన్నారులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బుద్ధుని బోధనలు శాంతి, సమానత్వం, సోదరభావం, మానవత్వాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు అందించేందుకు బుద్ధ విహార్‌లలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని వారు కోరారు. యువత విద్యపై దృష్టి సారించి సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ టీం సభ్యులు, డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ అభ్యాస్ మండలి సభ్యులు ,బౌద్ధ ప్రజలు, మహిళలు, యువత, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. బౌద్ధ సంప్రదాయాలతో నిర్వహించిన బుద్ధ వందన కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు పిల్లల్లో విజ్ఞానం, సామాజిక అవగాహన పెంపొందించేలా సాగింది.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

**ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 23 న్యూస్**
పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కేవలం ఒక కల మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) అన్నారు. రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కోలన్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన లబ్ధిదారుల ఇళ్లను కేఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. "ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలి" అనే లక్ష్యంతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి పారదర్శకంగా, న్యాయంగా లబ్ధి అందేలా చూడాలని, రాజకీయాలు, వివక్షలకు తావులేకుండా నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలని కేఎల్ఆర్ ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ఆ ఇంట్లో పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. "ఇల్లు అంటే నాలుగు గోడలు మాత్రమే కాదు... ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై నమ్మకం" అని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా కోలన్‌గూడ గ్రామానికి చెందిన ఇందిరమ్మ



ఇళ్ల లబ్ధిదారులు గోరిబీ, పర్వీన్, మానస, పోచమ్మ, పద్మ తదితరులు కాంగ్రెస్ ప్రభుత్వం, కేఎల్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నవీన్ అంత్యక్రియలు

- **తుది శ్వాస వరకు ప్రజా పోరాటాలకే అంకిత**

**సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు సూర్యం**

- **ఎర్రజెండా నీడలో సాగిన పోరాట పటిమ అమరం**
- **కన్నీటి వీడ్కోలు పలికిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు**




**గరిడేపల్లి, ఆగస్టు 23 మీడియా టుడే:**
తుది శ్వాస వరకు నమ్ముకున్న ఎర్ర జెండా కోసం, పేద ప్రజల, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ప్రజా పోరాటాలకు అంకితమైన కామళ్ళ నవీన్ మృతి ఈ ప్రాంత ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు సూర్యం అన్నారు. ?ఐఎఫ్‌టీయూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కామళ్ళ నవీన్ అంత్యక్రియలు ఆదివారం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో అశ్రునయనాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పోటు సూర్యం మాట్లాడారు. ?పోటు సూర్యం ప్రసంగంలోని ముఖ్యాంశాలు: ?విప్లవ పథంలో జీవితం: చిన్న వయసు నుంచే విప్లవ రాజకీయాలను స్వీకరించిన నవీన్, పీడిత ప్రజల విముక్తి కోసం చివరి శ్వాస వరకు పోరాడారు. ?నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమ నిర్మాణం: అనేక పోలీసు నిర్బంధాలు, కుట్ర కేసులు, చిత్రహింసలను తట్టుకుంటూనే కార్మిక ఉద్యమాన్ని బలమైన పునాదులపై నిర్మించారు. ?నాయకత్వ పటిమ: కార్మికుల సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ ఎంతో మందిని నాయకులుగా తీర్చిదిద్దారు. ?స్ఫూర్తిదాయక ప్రయాణం: కడు పేదరికంలో జన్మించి, ప్రాథమిక విద్యకూ దూరమైనప్పటికీ, తన పోరాట పటిమతో ప్రజా ఉద్యమాల్లో నిలబడటం అభినందనీయమని కొనియాడారు. ?కన్నీటి వీడ్కోలు -- విప్లవ నివాళులు: నవీన్ భౌతికకాయంపై పూలమాలలు వేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అరుణోదయ కళాకారులు డప్పు చప్పుళ్లతో విప్లవ గీతాలు ఆలపిస్తూ విప్లవ జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, సహచర ఉద్యమకారుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ముగిసాయి. ?హాజరైన ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమానికి ముందు జరిగిన సంతాప సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మదన్న, బండారి ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు పోటు లక్ష్మయ్య, ప్రజావేదిక నాయకులు చిన్ని, కాంగ్రెస్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ?అలాగే ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు, కార్యదర్శి బొడ్డు శంకర్, పోలేబోయిన కిరణ్, వి. నరసింహారావు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, అరుణోదయ జిల్లా నాయకులు గండు నగేష్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కామళ్ళ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం వాస్తవ్యులు బానోతు అరుణ భాస్కర్ మాజీ ఎంపీటీసీ గృహప్రవేశ కార్యక్రమంలో మరియు హారిక రెడ్డి -చేతన్ రెడ్డి, స్పందన - రజనీకాంత్ కురుమల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# రహీంఖాన్ పేట గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖల ఎన్నిక



**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఘీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ కమిటీల పునర్నిర్మాణం ఏర్పాటు చేయుటలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు (ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సాధించిన అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం అదేవిధంగా సామాజిక,ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 30 న ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో ఎమ్మార్పియస్ మండల సదస్సు జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా జరుగుతుందని సదస్సుకు గ్రామం నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగాఆత్మకూర ు(ఎం) మండల కో ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ హాజరు కావడం జరిగింది. సమావేశం అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,ఎంఎస్ఎఫ్ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వివరాలు:అధ్యక్షుడు:- జిట్టా యాదగిరి మాదిగ,అధికార ప్రతినిధి:- యాతల రాంచరణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి :- గురుకు విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులు :- పత్తెపురం వంశీ మాదిగ, కార్యదర్శి :- బూడిద విజయ్ మాదిగ,సహాయ కార్యదర్శి :- పర్రెపాటి మధు మాదిగ, ప్రచార కార్యదర్శి :- జిట్టా సాయి కుమార్ మాదిగ,నూతన ఎంఎస్పీ గ్రామ శాఖ కమిటీ వివరాలు: అధ్యక్షులు :- బూడిద నర్సింహా మాదిగ, అధికార ప్రతినిధి :- గంధమల్ల నర్సింహ్మా మాదిగ, ప్రధాన కార్యదర్శి :- గంధమల్ల రాంచంద్రయ్య మాదిగ, కార్యదర్శి :-బాకీ నర్సింహ్మా మాదిగ,నూతన ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ కమిటీ వివరాలు అధ్యక్షులు :- గంధమల్ల మత్స్యగిరి మాదిగ,అధికార ప్రతినిధి :-బూడిద మనోజ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి :- గురుకు జస్వంత్ మాదిగ, కార్యదర్శి :- పత్తెపురం అజయ్ మాదిగ, సహాయ కార్యదర్శి :- పత్తెపురం లోకేష్ మాదిగ, ప్రచార కార్యదర్శి :- పత్తెపురం ప్రేమ్ కుమార్ మాదిగ, మండల కమిటీకి గ్రామం నుండి బాధ్యులుగా పత్తెపురం ఉప్పలయ్య మాదిగ,గురుకు యాదగిరి మాదిగ,బూడిద ఆంజనేయులు మాదిగ, గంధమల్ల బాస్కర్ మాదిగలు ఎన్నికయ్యారు.

## బిర్యానీ అండ్ ఫాస్ట్ ఫుడ్ షాప్ ప్రారంభోత్సవం చేసిన

# రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ కాసోజు శంకరమ్మ

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పోతాయిగడ్డ జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన మోత్కూర్ మున్సిపాలిటీ లోని గాంధీనగర్ కాలానికి చెందిన కూరెళ్ల ప్రభు ఏర్పాటు చేసుకున్న మిస్టర్ బిర్యానీ మరియు ఫాస్ట్ ఫుడ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ రిబ్బన్ కట్టింగ్ చేసి షాప్ ప్రారంభోత్సవం చేసి ప్రభు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసి వారు మాట్లాడుతూ తెలంగాణ యువత చాలా తెలివైన వారు యువత సమయం వృధా చేసుకోవద్దు సొంత వ్యాపారాలు చేసుకుంటూ మరో నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మీరు ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లోకి రావాలి అనేదే నా కల ఇటువంటి యువత కు నా సంపూర్వమైన ఆశీస్సులు ఎప్పటికైనా ఉంటాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కూరెళ్ల



పరమేష్,ఎన్ఎస్యూఐ నాయకులు దాసరి ప్రవీణ్, చంద్రారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క వెంకన్న, దాసరి నవీన్ కుమార్, కూరెళ్ల రమేష్, చందు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాజిపురం గ్రామంలో గొడ పత్రికను ఆవిష్కరించిన సిపిఎం నాయకులు

**నిధుల సాధనకై, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ఏకమై కదులుదాం**

**జిల్లాలో ఉన్న నీటి సమస్య పరిష్కారంకై ఆగస్టు 31న నిర్వహిస్తున్న మహాధర్నకు వేలాదిగా తరలి రండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు**



**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు, కాల్వలు పూర్తి కోసం ప్రభుత్వం నుండి నిధుల సాధనకై రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ఏకమై ఆగస్టు 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాద్ వరకు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో అడుగులో అడుగు వేసి ఏకమై కదులుదామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయాలని గోడపత్రిక (వాల్ పోస్టర్స్) ను సీపీఎం నాయకులతో రైతులతో కలిపి నర్సింహ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితులకు వెంటనే పూర్తిస్థాయి నష్టపరిహారం చెల్లించి ప్రాజెక్టు పెండింగ్ పనులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గంధమల్లా రిజర్వాయర్ పనులకు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని, శివన్నగూడెం (చర్లగూడెం) రిజర్వాయర్ భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనకు ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తూ నిధులు విడుదల చేయాలని అన్నారు. బునాదిగాని, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలకు నిధుల కొరత నివారించి నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల అనుసంధానంకై జిల్లా డిపిఆర్ ప్రకటించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఆలేరు, గుండాల ప్రాంతానికి నీరందించే అశ్వరాయపల్లి, నవాబుపేట రిజర్వాయర్ పరిధిలో ఆటంకాలను తొలగించి తక్షణం నీరందించాలని ప్రభుత్వాన్నికి సూచించారు. పురాతనమైన ఆసిఫ్ నహర్, బృందావన్ కాల్వలు పునరుద్ధరించేందుకు తగిన నిధులు విడుదల చేయాలని సూచించారు. శామీర్ పేట చెర్వును రిజర్వాయర్ చేస్తూ గోదావరి జలాలను మల్లించడం ద్వారా ద్వారా బొమ్మలరామారాం, భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి మండలాలకు సాగు, త్రాగు నీరందించాలని, మూసీ జల కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని అందుకు తగిన ప్రణాళిక రూపొందించి నిధులు విడుదల చేయాలని కోరారు. వడపర్తి కత్వలోకి నీరందించే బస్వాపూర్ రిజర్వాయర్ కాల్వ పనులు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న పాదయాత్రలో, మహాధర్నాలు అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏదునూరి మల్లేశం, సిపిఎం గ్రామ కమిటి కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్ , గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , సిపిఎం గ్రామ నాయకులు , రైతులు పిట్టల వెంకటేష్ , బొల్లెపల్లి కిషన్ , పరమేష్ , ప్రవీణ్ , గంగదారి భాను , గణేష్ , వరి కొప్పుల రమేష్ , గునుగుంట్ల బాలయ్య , గురుజాల రమేష్ , శ్రీరాం వీరయ్య , మహేందరు , సత్తయ్య , నరేష్ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్‌కు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి




**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
కాంగ్రెస్ సేవాదళ్ మరింత బలుపేతం చేస్తామని, సేవాదళ్ కు నామినేట్ పదవులు ఇవ్వాలని రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ అన్నారు. గాంధీభవన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సేవాదళ్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి,జిల్లాస్థాయి ,నియోజకవర్గ స్థాయి,మండల స్థాయి సమావేశానికి హాజరైన నాయకులు. ఈ సమావేశానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ ఇన్చార్జ్ వినోద్ కల్పకార్, కో ఇన్చార్జ్ సమద్, పిసిసి ప్రతినిధి గోవిందరావు, ఎం దాస్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. సేవాదళ్ స్థాయి గ్రామస్థాయి జిల్లాస్థాయి కమిటీలు వేసి రాబోయే రోజుల్లో జిల్లా స్థాయిలో శిక్షణ సహా యోగ క్యాంపులు నిర్వహించి పార్టీ బలోపేతం రాబోయే రోజుల్లో మన దేశంలో రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం లక్ష్యంతో సేవాదళ్ పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ఇవాళ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి పేదవారికి రేషన్ కార్డ్ సన్నబియ్యం రైతుల రుణమాఫీ 200 యూనిట్లు కరెంటు బిల్లు ఉచితం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి ఇంకా రెండు సంవత్సరాలు పరిపాలనలో ఇంకా ప్రజలకు అందుబాటులో పింఛన్లు గాని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మరియు పది సంవత్సరాలు టిఆర్ఎస్ బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేదు. సన్న బియ్యం ఇచ్చిన దాఖలు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది ఇవాళ ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాటానికి 5 లక్షలు ఇస్తుందంటే కేవలం కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు ఇవన్నీ సేవాలాల్ తరపున ప్రచారం గ్రామ గ్రామాన చేస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నామినేట్ పదవులుపై సమావేశంలో చర్చించి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం శ్రమిస్తున్న అర్హులైన నాయకులకు తగిన సిఫారసు చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ చక్ర ఇంచార్జ్ మధు ఉమ్మడి జిల్లా మరియు మాజీ యాదాద్రి భువనగిరి జిల్లా చీఫ్ ఆర్గనైజర్ సామల రవీందర్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు వాజిద్ జిల్లా నాయకులు ధర్పల్లి ప్రవీణ్ మహిళా నాయకురాలు ప్రమీల యాదగిరిగుట్ట సేవాదళ్ అధ్యక్షులు అంకం రాజేష్ బోనగిరి పట్టణ అధ్యక్షులు సేవాదళ్ డాకూరి ప్రకాష్ జనరల్ సెక్రెటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని బొడ్రాయికి ప్రత్యేక పూజలు

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బసంతాపురం గ్రామంలో వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మెండు రత్నమాలా సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజు బొడ్రాయికి నీళ్లు పోయడం జరిగింది. అలాగే బతుకమ్మ ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొని, బొడ్రాయికి నీళ్లు పోసి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మెండు భాస్కరరెడ్డి,గుల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మెండు మహేందర్ రెడ్డి,మెండు మణికుమార్ రెడ్డి, పాల్గొన్నారు. బసంతాపురం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుందాం అని అన్నారు.



## కృష్ణస్వామి కూతురు వివాహంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి కూతురు వివాహంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి గొంగడి సునీత మహేందర్ రెడ్డి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు బిర్లా అయిలయ్య

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా అలేరులోని భజరంగ్ యూత్ కార్యదర్శి మార్గం క్రాంతి కుమార్ చెల్లి మార్గం నికిత పెళ్లికి ముఖ్య అతిథిగా బీర్ల ఐలయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాజ్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంధమల్ల అశోక్, భజరంగ్ యూత్ అధ్యక్షుడు సీసా సాయి కుమార్,భజరంగ్ యూత్ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదిచడం జరిగింది.

## బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఐటీ కన్వీనర్‌గా అనంతు గురువయ్య గౌడ్ నియామకం

**గరిడేపల్లి ఆగస్టు 23 మీడియా టుడే:**



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా సూర్యాపేట జిల్లా ఐటీ కన్వీనర్‌గా అనంతు గురువయ్య గౌడ్ నియమితులయ్యారు. బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి అధ్యక్షతన, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్టకోజు నాగేంద్ర చారి ఆధ్వర్యంలో గురువయ్య గౌడ్‌ను ఈ పదవికి ఎన్నుకున్నారు.?పార్టీ బలోపేతానికి సుదీర్ఘ సేవలుఅనంతు గురువయ్య గౌడ్ 1996 నుండి సంఘ కార్యకర్తగా, విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాయకుడిగా, సూర్యాపేట జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడిగా సేవలందించారు. అంతేకాకుండా బీజేపీ హుజూర్ నగర్ నియోజకవర్గ 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' కన్వీనర్‌గా, ఐటీ సెల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం నుండి ఎంపీటీసీగా, సర్పంచ్‌గా పోటీ చేసిన ఆయన, నియోజకవర్గ వ్యాప్తంగా ముక్కుసూటి నాయకుడిగా, కాషాయ సిద్ధాంతకర్తగా పేరుపొందారు.?ఆయన సేవలను గుర్తించి ఈ ముఖ్యమైన పదవిని కేటాయించడం పట్ల నియోజకవర్గ నాయకులు, గరిడేపల్లి మండల బిజెపి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ హర్షం ప్రకటించారు.?నా గుండె చప్పుడు ఉన్నంతవరకు పార్టీ జెండానే నా ఆయుధం: గురువయ్య గౌడ్ఈ సందర్భంగా అనంతు గురువయ్య గౌడ్ మాట్లాడుతూ.నాపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా, నియోజకవర్గ నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. పదవి ఉన్నా లేకున్నా నేను కరడుగట్టిన కాషాయవాదిని. నా గుండె చప్పుడు ఉన్నంతవరకు పార్టీ జెండానే నా ఆయుధం, బిజెపియే నా శ్వాస. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, వికసిత భారత్ లక్ష్యాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ చేరవేస్తాను. ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించేలా పనిచేసి, నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలను, నాయకులను కలుపుకొని సమర్థవంతంగా ముందుకుసాగుతాను" అని అన్నారు.

# రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు వేగవంతం

**రూ.4,030 కోట్లతో ఫ్యూచర్ సిటీకి**

**కొత్త రహదారి బాట: కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**







**బాలాపూర్ ( మీడియాటుడే ప్రతినిధి ), ఆగస్టు 23:**
ఫ్యూచర్ సిటీ ప్రాంత అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) తెలిపారు. ఆదివారం కందుకూరు మండలం రాచలూరు నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు నిర్మించనున్న 300 అడుగుల రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను కేఎల్ఆర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పనుల పురోగతిని పరిశీలించి, స్థానిక నాయకులు, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే కేవలం రహదారి నిర్మాణ ప్రాజెక్టు మాత్రమే కాదని, ప్రాంత భవిష్యత్తు అభివృద్ధికి కీలకమైన మౌలిక వసతి ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ రహదారి పూర్తయితే ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, వ్యాపార కార్యకలాపాలు, రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఊతం లభిస్తుందని అన్నారు. రూ.4,030 కోట్లతో రెండు దశల్లో నిర్మాణంరతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రూ.4,030 కోట్లు కేటాయించిందని కేఎల్ఆర్ తెలిపారు. మొదటి దశ: రాచలూరు నుంచి మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్లు --- రూ.1,665 కోట్లురెండో దశ: మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమనగల్ వరకు 22.3 కిలోమీటర్లు --- రూ.2,365 కోట్లుప్రభుత్వం అవసరమైన నిధులను కేటాయించి, భూసేకరణ, అనుమతులు, టెండర్లు తదితర ప్రక్రియలను వేగవంతం చేస్తూ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిహైవే నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులతో చర్చిస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు. రైతులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రైతులకు నష్టపరిహారం విషయంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలను ఎప్పటికప్పుడు తీసుకెళ్తున్నామని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి వెల్లడించారు. "అభివృద్ధి అంటే మాటలు కాదు.. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి. రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ హైవే త్వరగా పూర్తయితే మహేశ్వరం, ఫ్యూచర్ సిటీ ప్రాంత భవిష్యత్తు మరింత వేగంగా ముందుకు సాగుతుంది" అని కేఎల్ఆర్ అన్నారు.

మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 24, 2026

# మిలాద్ ఉన్ నబీ వేడుకలపై సమన్వయ సమావేశం

## శాంతియుత వాతావరణంలో జులూస్ నిర్వహించాలి: కల్వకుర్తి పోలీసులు




మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 23

కల్వకుర్తి పట్టణంలో ఈ నెల 26న నిర్వహించనున్న పవిత్ర మిలాద్-ఉన్-నబీ జులూస్‌ను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని కల్వకుర్తి పోలీసులు సూచించారు. మిలాద్-ఉన్-నబీ ప్రవక్త మహమ్మద్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకలు శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా జులూస్ నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. నిర్ణయించిన సమయానికే ఊరేగింపును ప్రారంభించి, అధికారులు నిర్దేశించిన గడువులోగా ప్రశాంతంగా ముగించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు ప్రణాళికతో పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.

**డీజేలు, అధిక శబ్దానికి నో:**
సుప్రీంకోర్టు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీజేలు, అధిక శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సౌండ్ సిస్టమ్స్‌పై నిషేధం ఉందని పోలీసులు స్పష్టం చేశారు. జులూస్‌లో ఆధ్యాత్మిక, ప్రశాంత వాతావరణానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**మైనర్ల డ్రైవింగ్‌పై కఠిన చర్యలు:**
మైనర్లు వాహనాలు నడపడం, బైక్‌లపై ట్రిపుల్ రైడింగ్ చేయడం, సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దంతో లేదా ర్యాష్ డ్రైవింగ్ చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు. నిర్ణీత తేదీకి ముందుగా ఎలాంటి బైక్ ర్యాలీలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

**విద్యుత్ అలంకరణల వద్ద జాగ్రత్తలు:**
ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ దీపాలంకరణల విషయంలో నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జెండాలు విద్యుత్ తీగలకు తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి రెండవ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# రెడ్డి కార్పొరేషన్ ఎందుకు అవసరం



**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
రెడ్డి కార్పొరేషన్ ఎందుకు అవసరం? -- సమగ్ర విశ్లేషణ "ఒక రెడ్డి కుటుంబం ఎదిగితే పది కుటుంబాలు ఎదుగుతాయి... ఒక రెడ్డి నిలబడితే పది జీవితాలు నిలబడతాయి." చరిత్రను పరిశీలిస్తే సమాజ నిర్మాణంలో, వ్యవసాయ రంగంలో, విద్యలో, పరిపాలనలో, పారిశ్రామిక రంగంలో, దేశ అభివృద్ధిలో రెడ్డి సమాజం తనదైన పాత్ర పోషించింది. అయితే కాలానుగుణంగా మారుతున్న ఆర్థిక పరిస్థితులు, పెరుగుతున్న నిరుద్యోగం, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, విద్య మరియు ఉపాధి అవకాశాల్లో పెరుగుతున్న పోటీ కారణంగా అనేక పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అందుకే సామాజిక స్థితి ఆధారంగా కాకుండా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అసలు సమస్య ఏమిటి? నేటి సమాజంలో విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం, పరిశ్రమలు, ఉన్నత విద్య, విదేశీ విద్య వంటి రంగాల్లో అవకాశాలు పెరుగుతున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులు ప్రతి కుటుంబానికి అందుబాటులో లేవు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు, నిరుద్యోగ యువత, ఉన్నత విద్యను కొనసాగించాలనుకునే పేద విద్యార్థులు, స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే యువత ఆర్థిక సహాయం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రభుత్వ సహాయం అంటే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు. విద్య, నైపుణ్యం, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి, స్వయం ఉపాధి, మార్కెట్ అవకాశాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతలో భాగమే. రెడ్డి కార్పొరేషన్ లక్ష్యం రెడ్డి కార్పొరేషన్‌ను కేవలం ఆర్థిక సహాయం అందించే సంస్థగా కాకుండా విద్య -- నైపుణ్యం -- ఉపాధి -- స్వయం ఉపాధి -- పరిశ్రమ -- వ్యవసాయం -- ఆవిష్కరణ -- మార్కెట్ అనుసంధానం వంటి అన్ని రంగాలను కలిపే అభివృద్ధి సంస్థగా తీర్చిదిద్దాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతిభను గుర్తించి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల యువతకు సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగగలరు.

**మా ప్రధాన డిమాండ్లు:**
1. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి రంగాల్లో ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి. 2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ కుటుంబాల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ / కమిషన్ ఏర్పాటు చేయాలి. 3. పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, స్టడీ సర్కిళ్లు, స్కాలర్‌షిప్‌లు, మెస్ చార్జీలు వంటి విద్యా సహాయాన్ని అందించాలి. 4. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు, అవసరమైన చోట ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. 5. ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు మరియు అభ్యర్థులకు పోటీ పరీక్షలు, ప్రభుత్వ నియామకాల్లో చట్టపరమైన పరిధిలో వయోపరిమితి, అర్హత మార్కులు వంటి అంశాల్లో అవసరమైన సడలింపులను పరిశీలించాలి. 6. ఉన్నత విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించాలి. ముఖ్యంగా మహిళా విద్యార్థులకు సురక్షితమైన ప్రత్యేక హాస్టళ్లను ఏర్పాటు చేయాలి. 7. యువతకు స్వయం ఉపాధి పథకాలలో ప్రాధాన్యత ఇచ్చి, తక్కువ వడ్డీ రుణాలు, యంత్రాలు, పనిముట్ల కొనుగోలుకు సబ్సిడీలు అందించాలి. 8. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ప్రారంభించే చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలకు అవసరమైన రాయితీలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. 9. విదేశీ విద్య, ఉన్నత సాంకేతిక విద్య, ప్రొఫెషనల్ కోర్సులు అభ్యసించే పేద విద్యార్థులకు రుణాలు, ఆర్థిక సహాయం, స్కాలర్‌షిప్‌లు అందించాలి. 10. విద్య, వైద్యం, వ్యవసాయం, ఇంజనీరింగ్, పారిశ్రామిక, ఐటీ, సేవా రంగాల్లో నిపుణులతో ఎక్స్‌పర్ట్ గ్రూపులు ఏర్పాటు చేసి యువతకు మార్గదర్శకత్వం ఇవ్వాలి. 11. పరిశ్రమలు మరియు వ్యాపారాలు ప్రారంభించే యువ పారిశ్రామికవేత్తలకు సులభమైన రుణ విధానం, తక్కువ వడ్డీ, దీర్ఘకాలిక చెల్లింపు సౌకర్యాలు కల్పించాలి. 12. వ్యాపారంలో అనుకోని నష్టాలు ఎదురైనప్పుడు అర్హత ఉన్న లబ్ధిదారులకు రుణ పునర్వ్యవస్థీకరణ, వ్యాపార పునరుద్ధరణ, సాంకేతిక మరియు ఆర్థిక మార్గదర్శకత్వం అందించాలి. సంక్షేమం మాత్రమే కాదు సాధికారత కావాలి! మా లక్ష్యం ఎవరినీ వెనక్కి నెట్టడం కాదు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సమాన అవకాశాలు కల్పించడం. ప్రభుత్వ సహాయం ద్వారా ఒక విద్యార్థి చదువుకుంటే ఒక కుటుంబం ఎదుగుతుంది. ఒక యువకుడికి స్వయం ఉపాధి అవకాశం లభిస్తే మరో కుటుంబం నిలబడుతుంది. ఒక చిన్న పరిశ్రమ ఏర్పడితే అనేక మందికి ఉద్యోగాలు వస్తాయి. అందుకే రెడ్డి కార్పొరేషన్‌ను కేవలం సంక్షేమ సంస్థగా కాకుండా ఉపాధి, ఉత్పత్తి, పారిశ్రామిక అభివృద్ధి మరియు ఆర్థిక సాధికారతకు కేంద్రంగా రూపొందించాలి. యువతకు కొత్త దిశ నేటి యువతలో అపారమైన ప్రతిభ ఉంది. సరైన విద్య, శిక్షణ, ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం, మార్కెట్ అవకాశాలు లభిస్తే వారు దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పోటీ పడగలరు. వ్యవసాయం నుంచి ఆధునిక సాంకేతిక రంగాల వరకు, విద్య నుంచి వైద్యం వరకు, ఇంజనీరింగ్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు, ఆటోమొబైల్స్ నుంచి ఫార్మా వరకు, ఐటీ నుంచి సేవా రంగాల వరకు ప్రతి రంగంలో ప్రతిభను ప్రోత్సహించాలి. ప్రభుత్వానికి భారం కాదు- అభివృద్ధికి పెట్టుబడి రెడ్డి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఒక అదనపు భారంగా చూడకూడదు. సరైన విధానంతో అమలు చేస్తే ఇది ఉద్యోగాల సృష్టి, స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమల అభివృద్ధి, ఉత్పత్తి పెంపు, పన్నుల ఆదాయం పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలను కలిగించే అభివృద్ధి వేదికగా మారుతుంది. ఒక యువకుడికి రుణం ఇచ్చి ఉద్యోగం కల్పించడం కంటే, అతడిని స్వయం ఉపాధి ద్వారా మరికొందరికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి తీసుకెళ్లడం మరింత ప్రయోజనకరం. మా స్పష్టమైన డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలించి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభివృద్ధి కోసం "రెడ్డి కార్పొరేషన్" ఏర్పాటు చేయాలి. విద్యార్థికి విద్య...యువతకు ఉపాధి...రైతుకు అండ... వ్యాపారికి ప్రోత్సాహం... పారిశ్రామికవేత్తకు సహకారం.. నిరుద్యోగికి అవకాశాలు... పేద కుటుబానికి ఆర్థిక భరోసా...ఇదే రెడ్డి కార్పొరేషన్ లక్ష్యం కావాలి! రెడ్డి సమాజంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతితో పాటు, వారి ప్రతిభను రాష్ట్ర మరియు దేశ అభివృద్ధికి ఉపయోగపడేలా చేయడమే మా సంకల్పం. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గొంతును వినిపించాలి. "అవకాశం అందితే ప్రతిభ వికసిస్తుంది... ప్రతిభ వికసిస్తే కుటుంబం ఎదుగుతుంది...కుటుంబం ఎదిగితే సమాజం ఎదుగుతుంది... సమాజం ఎదిగితే దేశం అభివృద్ధి చెందుతుంది."రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం అంటున్న రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి.

# ఇంద్రకరణ్‌లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 23.**
కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం గృహ యజమానులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేద ప్రజల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రతీకగా నిలుస్తున్నాయని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సొంత ఇల్లు నిర్మించుకోవాలనే పేద కుటుంబాల ఎన్నో ఏళ్ల కలను ప్రభుత్వం సహకారంతో నెరవేరుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఇల్లు లేని అర్హులైన పేదలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్



రాంచందర్ నాయక్, కంది మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులయ్య, మోతిలాల్ నాయక్, సర్పంచ్ శంకరి రాజు, ఉప సర్పంచ్ కొన్యాల లావణ్య రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం దంపతులు

**కోదాడ, ఆగస్టు 23 (మీడియా టుడే)-:**
?కోదాడ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఇందిరా దంపతులు ఆదివారం పాల్గొన్నారు... ఈ సందర్భంగా అమ్మవారికి బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా మాజీ ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు వారినిఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ముత్యాలమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే పద్మావతి

**కోదాడ, ఆగస్టు 23 (మీడియా టుడే)-:**



కోదాడ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వైస్ చైర్మన్ మల్లీశ్వరి భక్తులు పాల్గొన్నారు. కాగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కొత్తరేషన్ కార్డులమీదప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

## సొమ్ముకేంద్రానిదిసోకురాష్ట్రాన్నిదా

## భారతీయజనతాపార్టీపాలేరుఅసెంబ్లీఇంచార్జ్.నున్నారవికుమార్



**నేలకొండపల్లి ఆగస్టు 23 మీడియా టుడే ప్రతినిధి**
కూసుమంచిమండల పరిధిలోని కేశపురం గ్రామంలో ఆదివారంముఖ్య నాయకుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినపాలేరునియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా ఆహార భద్రత కోసం ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకంద్వారా2019నుండి 2031వరకు ఉచితంగా 5 కేజీలుఇస్తున్నారని ఇంకా ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారని రవికుమార్ చెప్పారు. సొమ్ము కేంద్రానికి ఫోటోలు రాష్ట్ర మంత్రులవా అని ఆయన ప్రశ్నించారు. 1 కేజీ బియ్యం ఇచ్చిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు పెట్టడంసరికాదని తెలంగాణ రాష్ట్రం లో 13 సంవత్సరాల తర్వాత ఇచ్చిన రేషన్ కార్డులనుసక్రమంగా ఇవ్వకుండాఅనేక అక్రమాలకు పాల్పడి. అధికార పార్టీ కి చెప్పిన వాళ్ళకి ఇచ్చి నిజమైన అర్హత ఉన్నలబ్ధిదారులకు ఇంకా ఇవ్వలేదని. కేంద్రం నుంచి బియ్యం పంపిణీ జరుగుతుంటే కొత్త రేషన్ కార్డులపై వాళ్ల ఫోటోలు పెట్టుకోవడం డిజిటల్ రేషన్ కార్డుల పేరు మీద వాళ్ల అనుచరులకు రేషన్ కార్డు ప్రింటింగ్ కాంట్రాక్టు ఇప్పించి రాష్ట్ర ఖజానా నుండి వందల కోట్ల రూపాయల ప్రజా సొమ్మును అక్రమంగా దోచిపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని రవికుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో దోపిడి చేస్తే ఈ ప్రభుత్వం భూభారతి పేరుతో సామాన్య మధ్యతరగతి వారిని ఇబ్బందులకుగురిచేస్తుందన్నారు. 22ఖ జీవో ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూదందాలకు పాల్పడుతున్నాడని అనేకమంది మధ్యతరగతి వారి ఇల్లు ఇళ్ల స్థలాలు మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని దీనికి కారణమైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున రవికుమార్ డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బెల్లం మురళి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకుడు వార్డ్ మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి, నేలకొండపల్లిమండలభారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడుకోటి హనుమంతరావు, బద్దం వెంకటరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాఠశాల భవనాల నిర్మాణానికి శ్రీకారం

## విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## అమీన్‌పూర్, బీరంగూడలో రూ.100.15 కోట్లతో మూడు పాఠశాల భవనాలకు భూమిపూజ



**అమీన్‌పూర్, ఆగస్టు 23 (మీడియా టుడే):**
పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యారంగ సమగ్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యాధునిక మౌలిక వసతులతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా కొత్త పాఠశాల భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో మొత్తం రూ. 100.15 కోట్ల నిధులతో చేపట్టనున్న మూడు పాఠశాల భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. అమీన్‌పూర్ డివిజన్‌లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమీపంలో రూ. 49.15 కోట్లతో పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. నవ్య రోడ్డు--రూపశ్రీ కౌంటీ ఎదురుగా రూ. 33 కోట్లతో మరో పాఠశాల భవన నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రూ. 18 కోట్ల అంచనా వ్యయంతో క్యూర్ అర్బన్ రీజియన్ స్కూల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ చరిత్రలో ఒకేసారి పాఠశాలల నిర్మాణాలకు రూ. 100.15 కోట్ల నిధులు కేటాయించడం గర్వకారణమన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు అన్ని రకాల మౌలిక వసతులతో పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ సుధాకర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, నవనీత జగదీష్, మాజీ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, రాజు గౌడ్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, కాట సునీత రాజేష్ గౌడ్ ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం



**మిర్యాలగూడ, ఆగస్టు 23 (మీడియా టుడే)**

మిర్యాలగూడ పట్టణం 28వ వార్డు శాంతినగర్ కౌన్సిలర్ గంగుల బిక్షం యాదవ్ నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, గంగుల బిక్షం యాదవ్ కి నూతన గృహ నిర్మాణానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో పాటు నూతన గృహంలో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఎండి.షోయబ్, తుమ్మల ఫణికుమార్, వల్లపట్ల వినోద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భక్తులకు శీతల పానీయాల పంపిణీ

### 27వ వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**కోదాడ, ఆగస్టు 23 (మీడియా టుడే)–** ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని 27వ వార్డులో భక్తులకు శీతల పానీయాలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఖమ్మం బాల భాస్కర్ రెడ్డి సహకారంతో, శ్రీ చక్ర హాస్పిటల్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ షాబుద్దీన్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ తాగునీరు, శీతల పానీయాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములై సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు బాజాన్, బత్తుల శ్రీను,ఉమర్, నాగుల్ వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రన్విత్--రియాన్ష్ పుట్టినరోజు వేడుకలు

### చిన్నారులను ఆశీర్వదించిన 108 సిబ్బంది



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 23(మీడియా టుడే న్యూస్ )**

నర్సంపేట పట్టణంలో యెలగొండ లహరి (మౌనిక )--శివ ప్రసాద్ దంపతుల కుమారులు రన్విత్--రియాన్ష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని ద్వారకా కన్వెన్షన్ (ఏసీ)లో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, 108 సిబ్బంది సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల పుట్టినరోజు కేక్‌ను కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై చిన్నారుల సందడి అందరినీ ఆకట్టుకుంది. 108 సిబ్బంది చిన్నారులను ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు చిన్నారులకు ప్రేమపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ తల్లిదండ్రులు యెలగొండ లహరి (మౌనిక ), శివ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగష్టు 23**

ఈ రోజు పానుగల్ మండలంలోని జమ్మాపూర్ గ్రామానికి చెందిన కుర్వ రాముడు.. పద్మ దంపతుల ఆహ్వానం మేరకు జమ్మాపూర్ గ్రామంలో నిర్మించిన వారి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికిలి పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్. సర్పంచ్ మల్లయ్య. మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు. మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి హాజరయ్యారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ఇల్లు గృహ ప్రవేశాని ప్రారంభించి పూజ కార్యక్రమంలో పాలుగోన్నారు. అనంతరం మండల నాయకులకు గ్రామ నాయకులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేంద్రం. గ్రామ అధ్యక్షుడు బాలు. సురేష్ శెట్టి. రాముచేందర్. సుజీవన్. ఉస్మాన్. నాగరాజులి . గ్రామ నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు. జూపల్లి యువసేన నాయకులు. తదితరులు పాలుగోన్నారు.

## పోరాటయోధుడు కుకడుపు ప్రసాద్ నెమ్మది వెంకటేశ్వర్లు




**కోదాడ, ఆగస్టు 23 (మీడియా టుడే)–:**

కార్మిక కర్షక ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషిస్తూ పేదల పక్షపాతిగా పేరుపొందిన గొప్ప పోరాటయోధుడు కుక్క డప్పు ప్రసాద్ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగిన కుక్కడపు ప్రసాద్ 6 వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రసాద్ ధనిక రైతాంగ కుటుంబంలో పుట్టి వారి తండ్రిగారైన రంగయ్య అడుగుజాడల్లో నడుస్తూ విప్లవ రాజకీయాల్లో తను చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు కోదాడ పట్టణ అభివృద్ధి తో పాటు వివిధ రంగాల కార్మిక వర్గాన్ని సమీకరించి వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడు కుక్క డప్పు ప్రసాద్ అన్నారు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ పట్ల అసంచలమైన విశ్వాసంతో ఎన్ని వడదడుకులొచ్చినా ఎర్రజెండా నీడలో తుదికంటూ నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి ప్రసాద్ అన్నారు ఈ యొక్క సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి మేదరమెట్ల వెంకటేశ్వరరావు మునగాల మండల సిపిఎం కార్యదర్శి శ్రీరాములు జుట్టు కొండ బసవయ్య వట్టెపు సైదులు డాక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి అడ్వకేట్ రంగారావు అలసగాని బ్రహ్మయ్య కుక్కడపు బాబు ప్రసాద్ సతీమణి కుక్క డప్పు నళిని మరియన్న కోటేశ్వరావు బిక్షమయ్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ పట్టణ కేంద్రంలో బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 23**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం రోజు గ్రామ దేవతల బోనాల ఉత్సవాల సందర్భంగా వలిగొండ పట్టణ కేంద్రంలోని అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ వలిగొండ పట్టణ ప్రజలు గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక బోనాల మహోత్సవంలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలను మరింత పెంపొందిస్తాయని ఆయన అన్నారు. అమ్మవారి కరుణ కటాక్షాలతో వలిగొండ పట్టణ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ గరిశే రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ వలిగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు సింగిల్ విండో వైస్ చైర్మన్ జక్క





జంగారెడ్డి మండల రైతు సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి శాఖ గ్రంథాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య మాజీ ఉప సర్పంచ్ పబ్బు సురేందర్ వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య కాసుల వెంకన్న మైసోళ్ళ యాదగిరి గంగాపురం సతీష్ పోలేపాక గోపాల్ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సర్కార్ రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

### -సత్యనారాయణ రెడ్డి ఏఐటియుసి రాష్ట్ర కోశాధికారి

### ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్స్ ప్రచార సామాగ్రి ఆవిష్కరణ




**మహబూబ్‌నగర్. ఆగస్టు23(మీడియా టుడే):–**

కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు కార్పొరేట్ దిగ్గజాలకు చట్టబద్ధ శ్రమ దోపిడీకి రెడ్ కార్పెట్ పరుస్తూ మోడీ సర్కార్ రద్దుచేసిన 29 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి ఎం. సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 6,7,8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఎఐటియుసి నాలుగో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ ప్రచార సామాగ్రిని ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం వెంకటరామారెడ్డి భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎఐటియుసి రాష్ట్ర కోశాధికార సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ:– కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్దేశపూర్వకంగానే కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ సవరణల పేరుతో చట్టాలను తొలగిస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని అన్నారు. కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాల నేతృత్వంలో ఇప్పటికి 28 పర్యాయాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గ సంక్షేమానికి మరణ శాసనాలుగా మారాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కనీస వేతనం 26000 పెంచుతూ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల సాధనకై సెప్టెంబర్ 6, 7, 8, తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎఐటియుసి నాలుగో మహాసభలు నిర్వహిస్తున్నామని ఆరవ తేదీ నాడు భారీ ర్యాలీ గొప్ప కార్మిక బహిరంగ సభ జరగనుందని కార్మికులు పెద్ద సంఖ్యల తరలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను పాలకులు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, ఏజెన్సీల విధానాన్ని రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భాగీ కృష్ణ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు యాదయ్య,రాములు, నరేష్,భాస్కర్ రెడ్డి, రంగన్న, శ్రీను, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణెతండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**తేదీ : 24-08-2026, సోమవారం నాడు**

**బిసమయం మధ్యాహ్నం 12:00 గంటలకు**

**స్థలం : కర్నె తండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఖిల్లా ఘణపురం**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగష్టు 23**

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొననున్న...రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారుకోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు జూపల్లి కృష్ణారావు గారు, వాకిటి శ్రీహరి గారు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా : మల్లురవి గార్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి గారువనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్లు బిపాల్గొని కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు, యువత, మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.రైతుల సాగునీటి కల సాకారం దిశగా మరో ముందడుగు కర్నె తండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి అందరూ

## కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి గా కందుల తానేష్ గౌడ్ నియామకం

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు :24**



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా వలిగొండ మండలం సంగెం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్ ను జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పక్కీరు రవీందర్ రెడ్డి నియమించారు. జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నన్ను నియమించిన జిల్లా అధ్యక్షులు పక్కీరు రవీందర్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ నా నియామకానికి సహకరించిన జిల్లా సీనియర్ నాయకులకు మండల సీనియర్ నాయకులకు యువమోర్చా నాయకులకు కిసాన్ మోర్చా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాపై నమ్మకంతో నాకు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పదవి అప్ప చెప్పినందులకు రైతుల సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## దళిత జర్నలిస్ట్ రవితేజ

### దాడి జరిగిన నాటి నుండి నేటి వరకు ఆ కుటుంబానికి అండగా ఎమ్మార్పీఎస్

### దళిత జర్నలిస్టులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటాం

### జయశంకర్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ



**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడేఆగస్టు 23**

చిట్యాలఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ పుల్ల రవితేజపై మీద జరిగిన దాడి 16వ రోజున రాత్రి దాడి జరగగా ఎమ్మార్పీఎస్ కు 17వ తారీఖున సమాచారం అందిన వెంటనే హుటాహుటిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా 100 పడకుల హాస్పిటల్ చేరుకొని ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి భూపాల్ పల్లి జిల్లా కమిటీ స్పందించి దాడి గాయాల పాలైన జర్నలిస్టు పుల్ల రవితేజ మాదిగ ను గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న అతనితో ఫోన్లో మాట్లాడి రవితేజ ని పమర్శిస్తూ అతని కుటుంబాన్ని కూడా మాట్లాడే ఎమ్మార్పీఎస్ మీకు అండగా ఉంటదని అతని కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది నిందితుడు అయిన మధు వంశీ రావు ను అతని అనుచరులను అరెస్టు చేయాలని వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని హత్యాయత్నం చంపడానికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చట్టరిత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో మాట్లాడి కేసు నమోదు అయ్యేంతవరకు బాధ్యుల పక్ష నిలబడి ఎఫైర్ చేయించిన, ఎమ్మార్పీఎస్ అనేది తెలియజేస్తున్నాం ఈరోజు వరకు ఈ కేసులో ఏ 1 ఉన్న మూకిరాల మధు వంశీ నిఅరెస్టు చేయకపో పోతే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాం మాదిగ ఎంఆర్‌పీఎస్ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు అదేవిధంగా మాట్లాడుతూజర్నలిస్టులపై దాడులను ఉపేక్షించరాదని, ఘటనకు బాధ్యులైన వారిపై పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్టు చేయకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.దాడిలో పాల్గొన్న వ్యక్తులపై ఘటనకు సంబంధం ఉన్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మడిపల్లి శ్యామ్ మాదిగ. చంద్రమౌళిమాదిగ డిమాండ్ చేశారు . భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఈ ఘటనపై స్పందించి బాధిత జర్నలిస్టుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై దాడులు చేస్తే ఊరుకునే దే లేదని శ్యామ్ మాదిగ చంద్రమౌళి మాదిగ హెచ్చరించారుకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ. మండల సీనియర్ నాయకులు దొడ్డే శంకర్ మాదిగ. సిపిఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి. మారెపల్లి మల్లేష్. సీనియర్ నాయకులు జేరుపోతుల ఓదెలు మాదిగ. శివ శంకర్ మాదిగ. కొలుగూరి అశోక్ మాదిగ. ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి సాద మల్లయ్య. అబ్బేంగుల రాజయ్య యాదవ్. ముక్కిరాల సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

మీడియా టుడే
సోమవారం, ఆగస్టు 24, 2026

## పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ హర్షణీయం

### పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ పి మధుకర్ స్వామి




కోదాడ, ఆగస్టు 23 (మీడియా టుడే)-: నిబద్ధతతో నిజాయితీగా కష్టపడితే ఫలితాలు సంభవిస్తాయని, ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్, మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ పి మధుకర్ స్వామి పేర్కొన్నారు.. ఆదివారం సీసీ రెడ్డి విద్యాలయం లోఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు నాగర్ కర్నూల్ వట్టెం వద్ద ఉన్న పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ లో ఉచిత హాస్టల్ వసతి శిక్షణ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ఉద్యోగాలు ఉచితంగా శిక్షణ ఇప్పించేందుకు చొరవ తీసుకున్న కత్రం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డినీ ఆయన అభినందించారు... నిరుపేద ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు ఇది ఒక వరం లాంటిది అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సొంత గడ్డపై మమకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు.. నిరుపేద వర్గాలకు తమ వంతు సహకారం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు.. ఈ సదస్సులో విశ్రాంత ఉపాధ్యాయులు ముత్తవరపు రామారావు, సీసీ రెడ్డి విద్యాలయం ప్రిన్సిపల్ జ్యోతి కత్రం చారిటబుల్ సభ్యులు ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగార్థులు పాల్గొన్నారు

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వారి చిన్ననాటి మిత్రులు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 23:రామన్నపేట,ప్రతినిధి** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కదారి నరసింహ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం జరిగింది.వారి చిన్ననాటి స్నేహితులు (ఎస్ ఎస్ సి 1996-97) అందరూ కలిసి సహాయంగా 64,000 రూపాయలు ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిత్రులు తవటం పాండు,రవ్వ అశోక్ కుమార్,జిల్లాల శ్రీనివాస్, రాధారపు మల్లేశం,దొంత దామోదర్,మల్లెబోయిన గణేష్,చెవ్వ యాదగిరి,సింగన బోయిన దామోదర్,నల్ల రమేష్, నక్క వెంకటేశ్ పాల్గొన్నారు.

## అభినందన్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలో పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి



**మహబూబ్‌నగర్/నారాయణ పేట్.ఆగస్టు23(మీడియాటుడే):-** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అభినందన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా సీనియర్ నాయకులు రాజారెడ్డి గారి ఆహ్వానం మేరకు. ఆదివారం జరిగిన గంగాధర్ రెడ్డి - జయశ్రీ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి. అఖిలేష్,మండల అధ్యక్షుడు కోట్ల రవీందర్. మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాలకు ముస్తాబవుతున్న ముత్యాలమ్మ , బయన్న దేవాలయం



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే ఆగస్టు 23:** మండల కేంద్రంలోని అతి పురాతన చారిత్రక నేపథ్యం ఉన్న ముత్యాలమ్మ భైరవ స్వామి బోనాల జాతర ఈనెల 25 న ఉండటం తో గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ నేతృత్వంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం ముమ్మర ఏర్పాట్లను చేస్తుంది. ముత్యాలమ్మ గుడి మరమ్మత్తులు, ఆలయం లో రంగులు, దేవత మూర్తుల చిత్రాలు, తగు నీటి సౌకర్యం, విద్యుత్తు పునరుద్ధరణ, రోడ్లు, లైటింగ్ , సౌండ్ సిస్టమ్ , ఏర్పాట్లను గతంలో ఎన్నడూలేని విధంగా ముస్తాబు చేస్తుంది. పోతరాజుల కళా బృందాల ను ఈ సారి ఆకర్షణకోసం ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం జీపీ నిధులతో పాటుగా ప్రజలను భాగస్వాములను చేసి విరాళాల ద్వారా వేడుకలను ఘనంగా నిర్వహించేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. సహకరిస్తున్న ఉపసర్పంచ్ ఎండీ షన్నా ,వార్డు సభ్యులకు , ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మహమ్మదాపూర్ నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా దుద్దెడ శ్రీనాథ్ గౌడ్ ఎన్నిక



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా దుద్దెడ శ్రీనాథ్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా బొల్లి నాగరాజు యూత్ అధ్యక్షునిగా శ్రీరాముల చందులను నియమించినట్లు హుస్నాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆదివారం రోజు వారికి నియామక పత్రాలను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ మామిడి తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు సంఘటన్ సృజన్ అభియాన్





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), ఆగస్టు 23:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ (రూపా) ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ తెలిపారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామంలోని మనస్వి గార్డెన్స్‌లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పి.వి. మోహన్ మాట్లాడుతూ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు అందరినీ కలుపుకుని ముందుకు సాగడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు.బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజలకు చేరువైన బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ లక్ష్యమని తెలిపారు. డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తూ, అందరినీ కలుపుకుని పనిచేసే నాయకత్వాన్ని పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలతో పాటు పార్టీ అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు అందించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## 80ఏళ్ల స్వాతంత్ర్యభారతంలో ఎస్సీలజీవితాల్లోమార్పుఎక్కడ

### ఎస్సీలఅభివృద్ధిఎవరిదయకా దు -అదిరాజ్యాంగంకల్పించినహ క్కు

### ఖమ్మంజిల్లాఎస్సీ ఎస్టీఅట్రాసిటీ మానిటరింగ్.కమిటీమాజీభ్యుడుగుంతేటి వీరభద్రం

**నేలకొండపల్లి ఆగస్టు 23 మీడియా టుడే ప్రతినిధి** మనదేశానికిస్వాతంత్ర్యం వచ్చి నేటికి 80 సంవత్సరాలు పూర్తయ్యాయి.స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా,దేశ అభివృద్ధిలో భాగస్వాములుగాఉండాల్సిన ఎస్సీలజీవితాల్లోఆశించినస్థాయిలోసామాజిక,ఆర్థిక, రాజకీయఅభివృద్ధి జరగలేదని ఖమ్మం జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మాజీ మెంబర్ గుంతేటి వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారంనెలకొండపల్లిలోఆయనమాట్లాడుతూ.ఎస్సీల అభివృద్ధి కోసం రాజ్యాంగం హక్కులు,రిజర్వేషన్లు,సంక్షేమ పథకాలు,ప్రత్యేక నిధులు, చట్టాలుకల్పిం చినప్పటికీవాటి అమలు మాత్రం అనేక సందర్భాల్లో ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. ప్రభుత్వాలుఐదుసంవత్సరాలకు ఒకసారి మారుతున్నాయి. ఎన్నికల సమయంలో ఎస్సీల సంక్షేమం,అభివృద్ధి,ఉద్యోగాలువిద్య,భూమి,గృహాలు,ఆర్థిక సాధికారత,రిజర్వేషన్లువంటి అనేక హామీలు ఇస్తున్నారు తప్ప అవి ఆచరణలో చూపటం లేదని ఆయన అన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నా రు .ఎన్నికలుదగ్గరపడినప్పుడు ఎస్సీలను ఓటు బ్యాంకుగా గుర్తించడం,హామీ లుఇవ్వడం, సమావేశాలునిర్వహించడం, నాయకులనుఆకర్షించడం జరుగుతోందని.ఎన్నికలు ముగిసిన తర్వాత మాత్రం అదే ఎస్సీల సమస్యలుప్రభుత్వ ప్రాధాన్యతల్లోవెను కబడిపోతున్నాయన్నారు. ఒక సమస్య పరిష్కరించకుండామరో కొత్త హామీతో ప్రజల దృష్టిని మళ్లించడం ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనంగా మారకూడదన్నారు.ముఖ్యంగా ఎస్సీవర్గాలనుంచిఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్నికై ఉన్న ప్రజాప్రతినిధులపై కూడా సమాజానికి ఎన్నో ఆశలు ఉంటాయి.వారుతమ పదవులను కాపాడుకోవడం మాత్రమే కాకుండా,తమను ఎన్నుకున్న ప్రజల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంట్, ప్రభుత్వ వేదికలపైబలంగావినిపించాలని వీరభద్రంవారికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీల విద్య, ఉద్యోగాలు, భూమి,ఆర్థికాభివృద్ధి, సామాజిక భద్రత,రాజకీయ ప్రాతినిధ్యం,రాజ్యాంగ హక్కులు వంటి అంశాలపై నిరంతరం ప్రశ్నించాలని ఆయన డిమాండ్ చేశారు. పదవి ఉన్నంత కాలం ప్రజల కోసం మాట్లాడి,పదవి ముగిసిన తర్వాత మౌనం వహించడం ద్వారా సమస్యలు పరిష్కారంకామన్నారు.ఎస్సీలకు కేవలం సంక్షేమ పథకాలు ఇవ్వడం మాత్రమే అభివృద్ధి కాదని.విద్యలో నాణ్యత, ఉన్నత విద్యకు అవకాశాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం,భూమి మరియు ఆస్తిసృష్టి,పారిశ్రామికఅవకాశాలు,వ్యాపారాలకుఆర్థికసహాయం,రాజకీయసాధికారత, సామాజిక గౌరవం,చట్టపరమైన రక్షణఇవన్నీసమగ్రఅభివృద్ధిలో భాగమేననివీ రభద్రంచెప్పారు. అందుకే ఇకపై ఎస్సీలను కేవలం ఓటు బ్యాంకుగాచూసే రాజకీయాలక ుముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చే హామీలుఎన్నికల తర్వాత కూడా అమలు అయ్యేలా ప్రజా ఒత్తిడి పెరగాలని.ప్రభుత్వం ఇచ్చినప్రతిహామీలపై ప్రశ్నించాలని వీరభద్రం చెప్పారు.ప్రతి ప్రజాప్రతినిధిని వారి బాధ్యతలపై నిలదీయాలి. నిధులుకేటాయిం́డంమాత్రమే కాకుండా,ఆ నిధులు నిజంగా ఎస్సీల అభివృద్ధికి ఖర్చవుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలుపరి శీలించాలన్నార .80 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఎస్సీల జీవితాల్లో ప్రాథమిక సమస్యలు కొనసాగితే, అభివృద్ధి ఎవరి కోసం అనే ప్రశ్నను మనం తప్పక అడగాల్సిన అవసరం ఉంది.ఇకపై ఎస్సీలకు హామీలు కాదుఅమలుకావాలి.సానుభూతికాదుసాధికారతకావాలి.ఓటు బ్యాంకు రాజకీయాలు కాదుసమాన అవకాశాలు కావాలి.పదవుల కోసం రాజకీయాలుకాదుప్రజల కోసం బాధ్యతాయుతమైననాయకత్వం కావాలని వీరభద్రం చెప్పారు.దేశ స్వాతంత్ర్యానికి80సంవత్సరాలుపూర్తవుతున్న ఈ సందర్భంలో,ఎస్సీల భవిష్యత్తు కోసం కొత్త ఆలోచన,కొత్త కార్యాచరణ, కొత్త నాయకత్వం అవసరం. 59 షెడ్యూల్డ్ కులాలు ఐక్యంగా తమ రాజ్యాంగ హక్కులు, సామాజిక గౌరవం,రాజకీయప్రాతినిధ్యం,ఆర్థిక సాధికారత మరియు సమగ్ర అభివృద్ధి కోసంప్రజాస్వామ్య పద్ధతిలపోరాడాల్సినసమయంఆసన్నమైందనివీరభద్రంచెప్పారు. ఎస్సీల అభివృద్ధి ఎవరి దయ కాదు అదిరాజ్యాంగంకల్పించిన హక్కుఅనిఆయనపేర్కొన్నారు.



## తానూరులో కురిసిన మోస్తరు వర్షం హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు



మండల కేంద్రమైన తానూరులో ఆదివారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా సరైన వర్షాలు లేక ఎండల తీవ్రతకు పంటలు ఎండిపోయే పరిస్థితికి చేరడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. సరిగ్గా ఇదే సమయంలో కురిసిన ఈ వర్షం ఎండిపోతున్న పంటలకు జీవం పోసి, రైతులకు ఎంతో ఊరటనిచ్చింది. వర్షంతో పొలాల్లో మళ్లీ తేమ శాతం పెరిగి పంటలు గట్టెక్కుతాయని హర్షం వ్యక్తం చేస్తూ, ఈ వర్షం తమకు పెద్ద ఉపశమనం కలిగించిందని రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు.

## హిప్నెల్లీలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే




నిర్మల్ జిల్లా, ముధోల్ నియోజకవర్గంలోని ?తానూర్ మండలం, హిప్నెల్లీ గ్రామ శివారు బాలాజీ గుట్ట వద్ద ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆదివారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు చేసి అధికారికంగా ప్రారంభించారు,నూతన ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా సమస్యలు తీరి, స్థానికులకు నాణ్యమైన విద్యుత్ అందనుంది,ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపాలిటీ చైర్మన్ దత్తు, స్థానిక సర్పంచ్ గంగాసాగర - శివరాం,విద్యుత్ శాఖ సిబ్బంది,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య వ్యవస్థ మరింత బలోపేతం

### జిల్లాస్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించేలా చర్యలు

### మంత్రి దామోదర రాజనర్సింహా



**నారాయణఖేడ్:** రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలో బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతరం ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన మంత్రి, వైద్య సేవల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జిల్లాస్థాయిలోనే 90 శాతం వరకు వైద్య చికిత్సలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రజారోగ్య సేవలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆస్పత్రి నిర్వాహకులను మంత్రి అభినందించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్, డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఆస్పత్రి నిర్వాహకులు డా.అనురాగ్‌రెడ్డి, డా.కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీనియర్ పాత్రికేయులు ఇబ్రహీం సంతాప సభ.

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 23:రామన్నపేట,ప్రతినిధి**

ఈరోజు అనగా 24 సోమవారం రోజున ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ ఇబ్రహీం సంతాప సభ మండల కేంద్రంలోని దుర్గయ్య కాంప్లెక్స్ లోని మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సీనియర్ పాత్రికేయులు కనతాల శశిధర్ రెడ్డి, బూరుగు వెంకటేశం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1975 నుండి 2026 వరకు సుమారు 51 సంవత్సరాలు పాత్రికేయ వృత్తిలో కొనసాగిన ఇబ్రహీం ఉన్నతమైన విలువలతో పాత్రికేయవృత్తిని కొనసాగించాలని వారు తెలిపారు.ఈ సంతాప సభకు ఆయనతో అనుబంధం ఉన్న ప్రజాప్రతినిధులు,మిగతా పార్టీల నాయకులు, అభిమానులు,తోటి పాత్రికేయులు విచ్చేసి ఆయనకు నివాళులర్పించాలని కోరుతున్నాం.

## విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### హాస్టల్ ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

### కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొరారి నర్సింలు



**నారాయణఖేడ్:** జూకల్ శివారులో కొనసాగుతున్న శంకరంపేట మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి మృతి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొరారి నర్సింలు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి హాస్టల్ ప్రిన్సిపల్ నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలపై విచారణ జరిపి, ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. హాస్టల్‌లో గతంలోనూ పలు ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని అన్నారు. హాస్టళ్ల పర్యవేక్షణలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని, వెంటనే అన్ని హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారులు హాస్టళ్లను క్రమం తప్పకుండా సందర్శించకపోవడం వల్లే సమస్యలు వెలుగులోకి రావడం లేదని అన్నారు. సబ్‌కలెక్టర్ ఒకే హాస్టల్‌ను సందర్శించడంతో పరిమితం కాకుండా అన్ని హాస్టళ్లను తనిఖీ చేయాలని కోరారు. విద్యార్థి సంఘాలు, ఇతర సంఘాల నాయకులను హాస్టళ్లలోకి అనుమతించకపోవడం వల్ల అక్కడి పరిస్థితులు బయటకు రావడం లేదని ఆరోపించారు.మృతిచెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, ఘటనకు బాధ్యులైన హాస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.విద్యార్థి మృతికి కేవీపీఎస్ నాయకులు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గణపతి, రాహుల్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## 22-వా భూముల అంశంపై కాంగ్రెస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా

### బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి సవాల్




**నిజామాబాదు ఆగష్టు 23 (మీడియా టుడే ప్రతినిధి):** బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి గారి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ 22–వా భూముల అంశంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ఇందూరు జిల్లాలో ఎక్కడికి రమ్మన్నా అక్కడికి వస్తానని దినేష్ పటేల్ కులాచారి స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి అవగాహన, విషయ పరిజ్ఞానం ఉన్న కాంగ్రెస్ నాయకులు ఎవరైనా చర్చకు రావచ్చని, తాను అన్ని విషయాలను ఆధారాలతో సహా వివరించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు ఈ అంశంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ చర్చకు రాకపోతే, 22–వా భూముల సమస్యపై రాష్ట్ర పార్టీ సూచన మేరకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు 22–వా భూముల వల్ల జరుగుతున్న నష్టాన్ని, వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు మెమోరాండం ఇవ్వడానికి వచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసులు నిన్న వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రతి రాజకీయ పార్టీకి ఉన్న హక్కు అని, అలాంటి సమయంలో పోలీసుల ప్రవర్తన సముచితం కాదని దినేష్ పటేల్ కులాచారి పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు గుండాల్లా వ్యవహరించడం మానుకోవాలని, వీడియోలు విడుదల చేసి తప్పుపట్టడం కాకుండా ప్రజల సమస్యలపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సూచించారు. 22–వా భూముల విషయంలో పేదలకు జరుగుతున్న నష్టాన్ని ప్రజల ముందుకు తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని, ఈ అంశంపై ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, డిప్యుటీ ఫ్లోర్ లీడర్ దాంపల్లి జ్యోతి,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మి నారాయణ,కార్పొరేటర్లు యాదల నరేష్, బెల్లల్ శశాంక్, జగదీష్ కులకర్ణి,ఎస్ టీ మోర్చా అధ్యక్షులు ఓం సింగ్, మహిళా మోర్చా అధ్యక్షులు మారెడ్డి వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ గౌడ్, యువ మోర్చా రాష్ట్ర కో కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ, బీజేపీ నాయకులు సత్యపాల్,నాయిడి రాజన్న,మండల అధ్యక్షులు ఆనంద్ రావు,జగన్ రెడ్డి, ఆనంద్,రాకేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తీజ్ భోగ్ బండార్ ఉత్సవం కన్నుల పండుగ

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్టు 23**

బంజారా సంస్కృతికి అద్దం పట్టే తీజ్ పండుగ ఉత్సవాలు అంబరాన్ని తాకాయి.బంజారా (లంబాడీ) మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పవిత్ర వేడుకల్లో, భాగంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన 'తీజ్ భోగ్ బండార్' (భోజన సమర్పణ) కార్యక్రమం తీజ్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది.ఈ మహా భోగ్ బండార్‌లో, పూజా కార్యక్రమం అత్యంత శాస్త్రోక్తంగా సాగింది.తొమ్మిది రోజుల పాటు మొలకెత్తిన (నవరాత్రులు) జవారాలను మహిళలు శిరస్సుపై మోసుకెళ్లి,దేవతకు భక్తితో సమర్పించారు. అనంతరం సామూహిక భోజన ఏర్పాట్లలో పాల్గొన్న ప్రజలు భోగ్ బండార్‌ను తిలకించి,ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు, మహిళలు, మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. బంజారా సంప్రదాయ వస్త్రధారణలో, నృత్యాలతో మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమంతో పాటు ఏర్పాటు చేసిన ఈ భోగ్ బండార్,సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.తేజ్ భోగ్ భండార్ కార్యక్రమంలో బంజారా సంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతున్న ఈ యువతి అందరి దృష్టిని విశేషంగా ఆకర్షించింది. రంగురంగుల అద్దాల కుట్టు పనితో కూడిన బంజారా శైలి లెహంగా–చోళీ,



సంప్రదాయ ఆభరణాలు మరియు మెడలో ధరించిన వెండి హారాలు ఆమె అందాన్ని మరింత ఇనుమడింపజేశాయి.సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన ఆమె వేషధారణ,ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలను అందుకుంది.

## శిల్పారామంలో ఆకట్టుకున్న భారత నాట్య ప్రదర్శలు

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 23**



శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సౌమ్య అనంత్ తన మొహినియాట్టం ప్రదర్శన లో పరిపాలయమాం కృతి, అలివేణి పదం, మరియు తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీ మానస స్కూల్ అఫ్ డాన్స్ గురు శ్రీమతి ప్రణవి తుమ్మటి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన , మీనాక్షి పంచరత్న, రామదాసు కీర్తన, ముద్దుగారే యశోద, జతిస్వరం, బ్రహ్మాంజలి అంశాలను శ్రీనిత, అహనా, అవంతిక, రూపశ్రీ, ఆద్య, రితిక, స్నిగ్ధ మొదలైన ప్రదర్శించి మెప్పించారు.

## నూకపెల్లి శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు

### 15555గాజులతో అమ్మవారికి అలంకారంలి

### భక్తులతో కిటకిటలాడిన ఆలయం

**జగిత్యాల మీడియా టుడే -ఆగస్ట్23**



జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి గ్రామంలో గుట్ట పై కొలువై ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతి మాత ఆలయంలోని అమ్మవారి మూల విరాట్ కి భక్తులు సమర్పించిన 15555 గాజులతో అలంకరించారు పది గంటల పాటు 17 మంది మహిళలు శ్రమించి అమ్మవారిని చూడ ముచ్చటగా గాజులతో సిద్దం చేసారు.ఈ మూల నక్షత్రం సందర్భంగా భక్తులకు అమ్మవారు గాజుల అలంకారం లో దర్శనమిచ్చారు. ఈ గాజుల అలంకారంలో ఉన్న అమ్మని భక్తులు దర్శించుకునేందుకు క్యూ కట్టారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ దేశంలో ని ప్రజలు అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ అమ్మవారిని గాజులతో అలంకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని 15555 గాజులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే దేవతామూర్తుల విగ్రహాలను పూలమాలలతో అలంకరించి, అర్చన, అష్టోత్తరములు వంటి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి రంగురంగుల గాజులతో చేసే అలంకారాన్ని గాజుల అలంకారం లేదా గాజుల సేవ అంటారు. శ్రావణ మాసం, దసరా, వరలక్ష్మి వ్రతం వంటి పర్వదినాలలో అమ్మవారిని గాజులతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తారు.ఈ అలంకరణ విశేషాలు సౌభాగ్య ప్రతీక గా కొలుస్తారు మహిళలు గాజులను మంగళకరంగా, సౌభాగ్యానికి చిహ్నంగా భావిస్తారు. ముత్తైదువుల ఆరాధ్య దైవమైన అమ్మవారికి ఇవి ఇష్టమైన అలంకరణ. అమ్మ వారికి గాజుల అలంకారంలో రంగుల కూర్పు పచ్చ, ఎరుపు, పసుపు, గులాబీ వంటి రకరకాల రంగుల గాజులను దండలుగా, తోరణాలుగా అద్ది గర్భగుడిని అద్భుతంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి గాజుల అలంకారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు తదుపరి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మూల నక్షత్రం సందర్భంగా చిన్న పిల్లలకు అక్షరాబ్యాసలు,అన్న ప్రాసన కార్యక్రమం,అలాగే సరస్వతి హోమం నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి ఒడిబియ్యం సారె ని భక్తులు అమ్మవారికి సమర్పించారు తదుపరి మద్యాహన్నాం 12 గంటలకు విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ అన్న ప్రసాద కార్యక్రమంను సుమారు 500 మందికి పైగా భక్తులు స్వీకరించారు. శ్రావణమాసం లో అమ్మ వారికి అలంకరణ చేసిన గాజులను భక్తులకు ప్రసాదంగా లేదా వాయినంగా ఇస్తారు. ఈ గాజులను చేతులకు ధరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. చదువు సాహిత్యం ప్రత్యేకంలో భాగంగా చదువులో వెనుకంజలో ఉన్న పిల్లలకు సరస్వతి అమ్మవారికి జ్ఞాన కంకణం కట్టారు అమ్మవారిపై భక్తుల విశ్వాసం గాజుల విశిష్టత తెలుసుకుంటేగాజులలో కూడా ఆధ్యాత్మికత ఉంటుందని ప్రజలు విశ్వసిస్తారు. "గాజులు ధరించిన చేతులతో చేసే పూజలకు ప్రత్యేక శక్తి ఉంటుంది" అనే నమ్మకం ప్రజలలో విస్తరించింది. అమ్మవారి ఆలంకారంలో భాగంగా వినియోగించిన గాజులను దహించకుండా, వాటిని మహిళలకు అందించడాన్ని పుణ్య కార్యంగా చూస్తారు. ఈ గాజులు మహిళలకు సంపూర్ణమైన శాంతి, ఆరోగ్యం, కల్యాణం కలిగిస్తాయని భక్తులు నమ్ముతారు.దాతలు, సేవదార్ల సహకారంతో ఈ కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 17 మందికి పైగా సేవదారులు పది గంటలు పైగా నిస్వార్థంగా పని చేశారంటూ సేవ చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి బండారి వెంగోపాల్ రావు,కమిటీ సభ్యులు వెనమ్మనేని కృష్ణారావు,గంప రాములు,చకినం ప్రసాద్, బోనగిరి సురేష్ కుమార్,గోపాల్ రావు,కాలాగిరి బాపురెడ్డి,ఎలిమిల్ల సత్తయ్య,ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మీ నరసింహరాజు,చందు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్ ఆగస్టు 23 (మీడియా టుడే)**

.క్యాన్సర్ బారినపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు తొలిదశలోనే గుర్తించి సకాలంలో చికిత్స పొందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. అయితే ఆసుపత్రులకు వస్తున్న కేసుల్లో ఎక్కువ శాతం మూడో, నాలుగో దశకు చేరుకున్నవేనని, తొలిదశలో గుర్తించిన కేసులు చాలా తక్కువగా ఉంటున్నాయని చెప్పారు. క్యాన్సర్‌పై సరైన అవగాహన లేకపోవడం, వ్యాధి లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించకపోవడం, వైద్య పరీక్షలు చేయించుకోవడంలో నిర్లక్ష్యం చేయడం వల్లే వ్యాధి ముదిరిన తర్వాత ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు క్యాన్సర్ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సతో వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని తెలిపారు.క్యాన్సర్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.10 లక్షల వరకు వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. ఇకపై మానకొండూర్ నియోజకవర్గంలోని క్యాన్సర్ బాధితుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తనవంతు బాధ్యత తీసుకుంటానని, ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.క్యాన్సర్ పేషెంట్లకు అందుబాటులో వైద్యంఅంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ, కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించి వ్యాధిని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టుగా మానకొండూరులో వైద్య శిబిరం నిర్వహించామని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ అన్ని మండలాల్లో నిర్వహిస్తూ ప్రజలకు వైద్య అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ కవ్వంపల్లి అనురాధ తెలిపారు. అంకిత్ వైద్య శిబిరానికి వెల్లువెత్తిన ఆదరణమానకొండూర్ మండల కేంద్రంలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. ఈ




ఉచిత వైద్య శిబిరంలో మూడు రకాల క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం.ఎన్.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ హైదరాబాద్ ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం వారు క్యాన్సర్ క్లీనింగ్ టెస్టులు నిర్వహించగా, రేకుర్తి కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి , గంగుల రాంరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, రేమిడి శ్రీనివాడు రెడ్డి మడుపు ప్రేమ్ కుమార్, నరేష్, రేవెల్లి రాజలింగం, ఇర్ఫాన్, కోండ్ర సురేష్, పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల సత్యనారాయణ,రామడుగు హరీష్ , గొల్లెన కనుకవ్వ, ఎడ్ల శ్రీధర్, గొల్లెన కొమురయ్య, కలవేని శ్రీనివాస్, ఎన్ బాపురావు, కే.చిరంజీవి,కనకం కుమార్, తమ్మిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ ముఖ్యుల సమావేశం

### సికింద్రాబాద్ బోయగూడా ముదిరాజ్ భవన్ లో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆత్మీయ సమ్మేళనం

### హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ మరియు కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 23:** తెలంగాణ ముదిరాజు జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం, బోయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకోవడం కొరకు ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలుగా ఉన్నటువంటి 10 జిల్లాల కన్వీనర్లను ఈరోజు ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి జిల్లా కన్వీనర్లు గా ఉన్నటువంటి వారు ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లా కొత్త జిల్లాలుగా ఏర్పడినావో ఆ జిల్లాలకు అధ్యక్షుల నియామకం జరిగే క్రమంలో వారి బాధ్యతను నిర్వహించడానికి ప్రస్తుతం కన్వీనర్లను నియమించడం జరిగింది.హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ మరియు కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్ ను నియమించారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ కన్వీనర్ గా జి .నర్సింలు ముదిరాజ్,నారాయణపేట జిల్లా కన్వీనర్ గా నవీన్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా పరమేశ్వర ముదిరాజ్ మరియు కో కన్వీనర్ గా బరిగే నర్సింలు ముదిరాజ్,నిర్మల్ జిల్లా కన్వీనర్ గా హనుమాన్లు ముదిరాజ్,సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఏ. రాంబాబు మరియు కో కన్వీనర్ గా గోవర్ధన్ ముదిరాజ్,మెదక్ జిల్లా కన్వీనర్ గా వెంకటేశం ముదిరాజ్,కరీంనగర్ జిల్లా నేదురు సమ్మయ్య ముదిరాజ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల్ సుమన్ ముదిరాజ్,నల్గొండ జిల్లా కన్వీనర్ గా సైదులు ముదిరాజ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాల నుండి వచ్చినటువంటి ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంజనీర్ యాస లింగారెడ్డిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మిన్ గా బాధ్యతలు చేపట్టిన లింగా రెడ్డిని సన్మానించిన ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## లక్ష్మీపూర్ లో చోరీ

**తాళం పగలగొట్టి విలువైన వస్తువులు దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు**

**మానకొండూరు (మీడియా టుడే )ఆగస్టు 23**



కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి రాపాక లక్ష్మణ్ కు చెందిన తాళం వేసిన ఇంట్లో తాళంపగలగొట్టి ఇంట్లోకి చొరబడి తులం బంగారం, మూడు తులాల వెండి,బ్యాండ్ వస్తువులు మరియు డీజే కు సంబంధించిన వస్తువులు, రాగి ఇత్తడి వస్తువులు సుమారుగా మూడు లక్షల విలువైన వస్తువులు దొంగతనం చేసి పరారైన దుండగులు.ఇట్టి విషయంపై మానకొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినని. తగు న్యాయం చేయాలని పోలీసులను రాపాక లక్ష్మణ్ కోరారు

## వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 23 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గంలో ఈరోజు జరిగిన పలు వివాహ శుభకార్యాలకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్ కుమార్, యువ నాయకులు దంతోజు నర్సింహా చారి, భార్గవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఉట్నూరు సమ్మయ్యను పరామర్శించిన జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు



**ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగష్టు23(మీడియా టుడే)**
ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ఉట్నూరు సమ్మయ్య గారు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవసరం వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి. ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎం.డి. గౌస్, వార్డు నెంబర్ ముమ్మనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొంబాయి కాలనీ పోచమ్మ దేవాలయంలో బోనాలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 23 :**
పటాన్ చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ పోచమ్మ దేవాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, మెట్టు కుమార్ యాదవ్, పరమేష్ యాదవ్, ఐలేష్, కుమార్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మీడియా టుడేనిరుద్యోగులకు మొండిచేయి

## మీసేవ నిర్వాహకులకే ఆధార్ కేంద్రాలు

ఆధార్ కేంద్రాల కేటాయింపులో పారదర్శకతపై ఆరోపణలుమీసేవ, ఆధార్ కేంద్రాల్లో అదనపు వసూళ్ల దందా అంటూ బాధితుల ఆవేదనఫిర్యాదులు చేసినా స్పందన కరువు.. ఉన్నతాధికారుల జోక్యానికి డిమాండ్ములుగు జిల్లా, ప్రశ్న న్యూస్: ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు చర్యలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ఆధార్ కేంద్రాల కేటాయింపులో అర్హత కలిగిన నిరుద్యోగులకు అవకాశం ఇవ్వకుండా, ఇప్పటికే మీసేవ కేంద్రాలు నిర్వహిస్తున్న వారికే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొన్ని మీసేవ, ఆధార్ కేంద్రాల్లో నిర్ణీత రుసుములకు మించి వసూళ్లు చేస్తున్నారనే ఫిర్యాదులు కూడా వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది.కేటాయింపుల్లో పారదర్శకత ఏదీ?ఆధార్ కేంద్రాల కోసం పలువురు విద్యావంతులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని వాపోతున్నారు. అయితే ఇప్పటికే మీసేవ కేంద్రాలు నిర్వహిస్తున్న వారికి మాత్రం ఆధార్ కేంద్రాల నిర్వహణకు అవకాశాలు కల్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేటాయింపులకు సంబంధించిన అర్హత ప్రమాణాలు, మెరిట్ జాబితా, ఎంపిక విధానం వంటి వివరాలను బహిరంగంగా ప్రకటించాలని నిరుద్యోగులు కోరుతున్నారు.ఒకరికే అన్నీ.. మిగిలిన వారికి శూన్యంఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఆదాయం పొందుతున్న వారికి ఆధార్ సేవలు కూడా అప్పగిస్తే కొత్తగా ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు అవకాశాలు మరింత తగ్గిపోతాయని నిరుద్యోగులు అంటున్నారు."డిగ్రీలు, పీజీలు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నాం. ఆధార్ కేంద్రం కోసం దరఖాస్తు చేసుకున్నా స్పందన లేదు. ఇప్పటికే మీసేవలు నిర్వహిస్తున్న వారికి మాత్రం అవకాశాలు వస్తున్నాయి" అని పలువురు నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆధార్ కేంద్రాల్లో అదనపు వసూళ్ల ఆరోపణలుఇదిలా ఉండగా.. ఏటూరునాగారం మండల కేంద్రంలోని కొన్ని మీసేవ, ఆధార్ కేంద్రాల్లో నిర్ణీత రుసుముల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు మరోవైపు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ అప్డేట్ వంటి సేవల కోసం వచ్చే గిరిజనుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.జనన ధ్రువీకరణ పత్రానికి రూ.5-6 వేల వసూలు?బాధితుల వివరాల ప్రకారం.. సుమారు 15 రోజుల క్రితం చింతలపాడు గుత్తికోయగూడెంకు చెందిన తొమ్మిది మంది జనన ధ్రువీకరణ పత్రాల కోసం ఏటూరునాగారం మండల కేంద్రంలోని రెండు మీసేవ కేంద్రాలను ఆశ్రయించారు. గ్రామపంచాయతీ సమీపంలోని మీసేవ కేంద్రంలో ఐదుగురి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.6 వేల చొప్పున, పాత బస్టాండ్ చేపల మార్కెట్ సమీపంలోని మరో మీసేవ కేంద్రంలో నలుగురి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.5 వేల చొప్పున తీసుకున్నట్లు బాధితులు చెబుతున్నారు.తొమ్మిది మందిలో ఒక్కరికి మాత్రమే వారం రోజుల క్రితం ధ్రువీకరణ పత్రం అందగా.. మిగిలిన ఎనిమిది మందికి ఇప్పటికీ అందలేదని వారు పేర్కొంటున్నారు. ఇంత భారీగా డబ్బులు ఎందుకు తీసుకున్నారు? రసీదులు ఇచ్చారా? అనే ప్రశ్నలకు సంబంధిత నిర్వాహకులు సమాధానం చెప్పాల్సి ఉంది.ఫిర్యాదు చేసినా.. విచారణ ఎక్కడ?ఏటూరునాగరం మండల కేంద్రంలోని ఓ ఆధార్ కేంద్రంలోనూ నిర్ణీత రుసుము కంటే అధికంగా డబ్బులు అడిగారంటూ ఓ బాధితుడు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆధార్ అప్డేట్ కోసం వెళ్లిన సమయంలో అదనపు డబ్బులు అడగడంతో ప్రశ్నించగా.. "ఇక్కడ ఇంతే" అని సమాధానం ఇచ్చినట్లు ఆయన ఆరోపించారు.ఈ విషయాన్ని స్థానిక ఎంఆర్వోతో పాటు జిల్లా మీసేవ, ఆధార్ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా విచారణ చేస్తామని చెప్పడం తప్ప ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితుడు వాపోయారు.అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలుమీసేవ, ఆధార్ కేంద్రాలపై వరుసగాఆరోపణలు, ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు తనిఖీలు చేపట్టడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కేంద్రాల్లో ప్రతి సేవకు సంబంధించిన నిర్ణీత రుసుముల వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, అదనపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తేలితే సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అధికారులకు నెలవారీ మామూళ్లా?కొన్ని కేంద్రాల నిర్వాహకుల నుంచి అధికారులకు నెలవారీగా మామూళ్లు వెళ్తున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరి. జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని బాధితులు అంటున్నారు.కలెక్టర్ దృష్టి సారించాలిజిల్లాలో ఆధార్ కేంద్రాల కేటాయింపు ప్రక్రియ, మీసేవ కేంద్రాల పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని నిరుద్యోగులు, బాధితులు కోరుతున్నారు. ఆధార్ కేంద్రాల కేటాయింపులో అర్హత, మెరిట్, పారదర్శకత పాటించడంతో పాటు.. మీసేవ, ఆధార్ కేంద్రాల్లో అదనపు వసూళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.

బాధితుడు మడకం ముఖేష్: "జనన ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ కేంద్రాన్ని సంప్రదించగా రూ.6 వేలు తీసుకున్నారు. మరో నలుగురి వద్ద కూడా ఇదే విధంగా తీసుకున్నారు. మరో కేంద్రంలో నలుగురి వద్ద రూ.5 వేల చొప్పున తీసుకున్నారు. నా ధ్రువీకరణ పత్రం వచ్చింది. మిగతా వారివి ఇప్పటికీ రాలేదు."బాధితుడు గుండారపు శ్రీను: "మా కుటుంబంలోని వ్యక్తికి ఆధార్ అప్డేట్ కోసం వెళ్లగా నిర్ణీత రుసుము కంటే అదనంగా డబ్బులు తీసుకున్నారు. ప్రశ్నించగా 'ఇక్కడ ఇంతే' అని చెప్పారు. ఎంఆర్వోతో పాటు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశాను. విచారణ చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

# ములుగు మున్సిపాలిటీలో ముదిరిన దోమల బెడద

## తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ శాఖ అధికారులకు బండారుపల్లి సుమన్ విజ్ఞప్తి

**ములుగు మున్సిపాలిటీ ఆగష్టు23(మీడియా టుడే)**
ములుగు జిల్లా కేంద్రమైన ములుగు మున్సిపాలిటీ పరిధిలో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మురుగు నీరు నిలిచిపోయి, దోమల లార్వా భారీగా వృద్ధి చెందుతోంది. దీనిపై బండారుపల్లికి చెందిన స్థానిక పౌరుడు జరుపుల సుమన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో నివారణ చర్యలు చేపట్టాలని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.డేంజర్ జోన్లో కాలనీలు: జరుపుల సుమన్ ఆవేదనఈ సందర్భంగా జరుపుల సుమన్ మాట్లాడుతూ.. వర్షపు నీరు సక్రమంగా పోయే మార్గం లేకపోవడం, ఖాళీ ప్లాట్లలో మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. దోమల లార్వా తీవ్రత వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి ప్రమాదకరమైన సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే చిన్నపిల్లలు, వృద్ధులు జ్వరాల బారిన పడుతున్నారని, ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారని ఆయన మున్సిపల్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అధికారుల నిర్లక్ష్యం వీడాలిసమస్య ఇంత తీవ్రంగా ఉన్నా మున్సిపల్ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో తగిన చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని సుమన్ విమర్శించారు. వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ (పొగ పెట్టడం) చేయడం వంటి కనీస నివారణ చర్యలను కూడా అధికారులు మర్చిపోయారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ శాఖ అధికారులకు జరుపుల సుమన్ డిమాండ్లు:ఫాగింగ్ తీవ్రతరం చేయాలి: మున్సిపాలిటీలోని ప్రతి వార్డు, కాలనీ మరియు సందుల్లో తక్షణమే ఫాగింగ్ మిషన్లతో పొగ పెట్టాలి.లార్వా నిర్మూలన: నిల్వ ఉన్న మురుగు నీటిపై యాంటీ లార్వా కెమికల్స్ స్ప్రే చేసి దోమల ఉత్పత్తిని అరికట్టాలి.డ్రైనేజీల



శుభ్రత: పూడికకు గురైన మురుగు కాలువలను వెంటనే శుభ్రం చేసి నీరు నిల్వ ఉండకుండా చూడాలి.సీజనల్ వ్యాధులు మహమ్మారిలా మారి ప్రజల ప్రాణాల మీదకు రాకముందే మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికన స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జరుపుల సుమన్ (బండారుపల్లి) డిమాండ్ చేశారు.మీరు కోరినట్లుగా "ప్రభుత్వాన్ని" అనే పదాన్ని తీసివేసి, పూర్తిగా మున్సిపల్ శాఖ అధికారులను ఉద్దేశించి మార్పులు చేయడం జరిగింది.ఈ వార్తను స్థానిక పత్రికలకు లేదా సోషల్ మీడియా గ్రూపులకు పంపడానికి సిద్ధంగా ఉందా?దోమల నివారణకు కాలనీ ప్రజలు వాడగలిగే యాంటీ-లార్వా రసాయనాలు, బ్లీచింగ్ పౌడర్ లేదా వ్యక్తిగత రక్షణకు ఉపయోగపడే దోమతెరల వివరాలు ఏమైనా కావాలో చెప్పగలరు.

# చెత్తకుప్పల నుంచి పచ్చని వనంగా.. భద్రాచలం కరకట్ట రూపురేఖలు మార్పు

## - సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట చొరవకు ప్రత్యక్ష ఫలితం



**భద్రాచలం, ఆగస్టు 23(మీడియా టుడే):**
శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలానికి దేశ, విదేశాల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. గోదావరి స్నానఘట్టాలకు వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన పారిశుద్ధ్య, పచ్చదనం కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి .భద్రాచలం పట్టణంలోని కరకట్ట చివరి ప్రాంతంలో గతంలో పెద్దఎత్తున చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లేది. పట్టణంలోని చెత్తను అక్కడ డంపింగ్ చేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి, గోదావరిలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ పరిస్థితిని మార్చేందుకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చొరవతో సిబ్బంది ద్వారా అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించి, పరిసరాలను పూర్తిగా శుభ్రం చేశారు. అనంతరం ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టారు.గతంలో చెత్తకుప్పలు, దుర్వాసనతో కనిపించిన ప్రాంతం.. ప్రస్తుతం పచ్చని గడ్డితో ఆహ్లాదకరమైన ప్రదేశంగా మారింది. సుమారు పది నెలల వ్యవధిలో ఈ ప్రాంతంలో వచ్చిన మార్పు పారిశుద్ధ్య చర్యలకు, పచ్చదనం పెంపునకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ, భద్రాచలానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రస్తుతం ఆ ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతోందన్నారు.చెత్త డంపింగ్ ప్రాంతంగా ఉన్న ప్రదేశం నేడు పచ్చదనంతో కళకళలాడుతుండటంపై స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి స్నానఘట్టాలకు వచ్చే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు చేపట్టిన చర్యలను వారు అభినందిస్తున్నారు.పట్టణంలో మరిన్ని ప్రాంతాలను ఇదే విధంగా పరిశుభ్రంగా తీర్చిదిద్ది, పచ్చదనాన్ని పెంచేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు సమన్వయంతో పనిచేస్తే భద్రాచలం మరింత సుందరంగా మారుతుందని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# యువత గంజాయికి దూరంగా ఉండాలి..బూర్గంపహాడ్ పోలీసుల హెచ్చరిక

## - గంజాయి సేవిస్తూ పట్టుబడిన ముగ్గురికి వైద్య పరీక్షలు.. రిహాబ్‌కు తరలింపు

**బూర్గంపహాడ్, ఆగష్టు 23(మీడియా టుడే):**
తాళ్ల బొమ్మారు ఐటీసీ జామాయిల్ ప్లాంటేషన్ వద్ద గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో, వారిని భద్రాచలంలోని రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.పట్టుబడిన వారిలో గడికొప్పుల శశికుమార్, సోము సీతారామిరెడ్డి, మహమ్మద్ అఫ్రోజ్ ఉన్నారు.గంజాయి, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా కుటుంబ సభ్యులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను సేవిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.



## విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్ చెరు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఆర్ సి పురంలో ఘనంగా ఓనం వేడుకలు




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 23 : విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్ చెరు నియోజకవర్గమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ ఎన్ గార్డెన్స్ లో కేరళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓనం వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరి పండుగలను సంప్రదాయాలను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, మెట్టు కుమార్ యాదవ్, పరమేష్ యాదవ్, విశాల్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కి వినతి పత్రం అందించిన రైతులు



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 23 : ఆర్మూర్ పట్టణానికి చెందిన ఆరు పంతల సంఘం రైతులు ఆదివారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నివాసంలో కలిసి ఆర్మూర్ పట్టణ శివారు రైతులకు యూరియా బుక్ కావడం లేదని వరి, మొక్క జొన్న పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో యూరియా యాప్ లేకుండా సొసైటీ ద్వారా రైతుల పంట పాసు బుక్ ద్వారా ఒక్కో రైతుకు ఎకరానికి మూడు బస్తాల యూరియాను ఇప్పించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ కి ఫోన్ చేసి సమస్య తెలియజేయడం జరిగింది. మంత్రి స్పందిస్తూ యాప్ లో సాంకేతిక సమస్య ఉందని ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.

## రైతు వేదిక ప్రాంగణంలో స్వచ్ఛ భారత్



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 23 : ఆర్మూర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గల రైతు వేదిక ఆవరణలో ఆదివారం స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదిక ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తచెదారాన్ని తొలగించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఒక గంట అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 68వ వారానికి చేరుకుందన్నారు. ఇందులో భాగంగా రైతుల సమస్యలపై చర్చించే రైతు వేదిక ఆవరణను శుభ్రం చేశామన్నారు. రైతు వేదిక వద్దకు వెళ్లేందుకు సరైన మార్గం లేక పిచ్చిమొక్కలతో ఆవరణ మొత్తం నిండిపోయిందని, దానిని తొలగించి వెళ్లేందుకు మార్గం సుగుమం చేశామన్నారు. ఇదే విధంగా ప్రతి వారం ఇటువంటి స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వారామంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకె నిశాంత్, వేద జీడీ రాజ్ కుమార్, కుకింగ్ నరేష్, గణేష్, రిపోర్టర్ రమేష్, వేణు, కృషివర్ధన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ ముఖ్యుల సమావేశం

మిర్యాలగూడ, ఆగస్టు 23 (మీడియా టుడే):




ఆదివారం సికింద్రాబాద్ లోని ముదిరాజ్ భవనంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం, ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకోవడం కొరకు ఉమ్మడి జిల్లాలుగా ఉన్నటువంటి 10 జిల్లాల కన్వీనర్లను ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా కన్వీనర్లు గా ఉన్నటువంటి వారు ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లా కొత్త జిల్లాలుగా ఏర్పడినవో ఆ జిల్లాలకు అధ్యక్షుల నియామకం జరిగే క్రమంలో వారి బాధ్యతను నిర్వహించడానికి ప్రస్తుతం కన్వీనర్లను నియమించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ కన్వీనర్ గా జి.నర్సింలు ముదిరాజ్, నారాయణపేట జిల్లా కన్వీనర్ గా నవీన్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా పరమేశ్వర ముదిరాజ్, కో కన్వీనర్ గా బరిగె నర్సింలు ముదిరాజ్, నిర్మల్ జిల్లా కన్వీనర్ గా హనుమాన్ ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఏ రాంబాబు, కో కన్వీనర్ గా గోవర్ధన్ ముదిరాజ్, మెదక్ జిల్లా కన్వీనర్ గా వెంకటేశం ముదిరాజ్, కరీంనగర్ జిల్లా నేదురు సమ్మయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల్ సుమన్ ముదిరాజ్, నల్గొండ జిల్లా కన్వీనర్ గా బంటు సైదులు ముదిరాజ్, హైదరాబాద్ జిల్లా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్, కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లాల నుండి వచ్చినటువంటి ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్ట భద్రుల గొంతుకగా-ప్రజా సమస్యల పరిష్కారం కోసం- డాక్టర్ గడల శ్రీనివాసరావు

### ఉమ్మడిఖమ్మం--నల్లగొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు



మీడియా టుడే ఖమ్మం ఆర్సి ఉమ్మడిఖమ్మం--నల్లగొండ--వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును పార్టీ ముందస్తుగా ప్రకటించింది. డాక్టర్ గడల శ్రీనివాసరావు జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, అధికార ప్రతినిధి, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయిలో సేవలందించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందించారు. జనసేన పార్టీ జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును పార్టీ జాతీయ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రతిపాదించారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు అభ్యర్థిత్వానికి పవన్ కళ్యాణ్ సుముఖత వ్యక్తం చేయడంతో, ఉమ్మడిఖమ్మం--నల్లగొండ--వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును జనసేన పార్టీ ముందస్తుగా ప్రకటించింది. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసన మండలి వేదికగా బలంగా వినిపించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు తనకు ఆశీస్సులు అందించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందుకు జనసేన పార్టీ జాతీయ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి, జాతీయ కార్యదర్శి రామ్ తాళ్లూరి కి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ కి డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం--నల్లగొండ--వరంగల్ జిల్లాల పట్టభద్రుల మద్దతుతో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకుని తెలంగాణలో జనసేన పార్టీ సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. "పట్టభద్రుల గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం డాక్టర్ గడల శ్రీనివాసరావుకు ఉమ్మడి మూడు జిల్లాల పట్టభద్రులు తమ ఆశీస్సులు, ఆదరణ అందించాలని జనసేన పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

## అరవింద్.. నీ భాష మార్చుకో! హెచ్చరించినా సంజయ్

### అన్న తమ్ముళ్ల మధ్య రాజకీయ మాటల "వార్"

### మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు



నిజామాబాదు ఆగష్టు 23 (మీడియా టుడే ప్రతినిధి): నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరవింద్ రాజకీయాల్లోకి ఎలా వచ్చారో నిజామాబాద్ ప్రజలకు తెలుసన్నారు. ఏళ్ల తరబడి ఏ పార్టీ జెండా మోసి, కార్యకర్తగా పనిచేసిన చరిత్ర లేకుండానే ఒక్కసారిగా రాజకీయాల్లోకి వచ్చి ఎంపీగా గెలిచారని విమర్శించారు. అప్పట్లో ధర్మపురి శ్రీనివాస్ తో పాటు తాను రాజకీయాలకు దూరంగా ఉండటం అరవింద్ కు కలిసొచ్చిందన్నారు. అదే పరిస్థితి లేకపోయి ఉంటే అరవింద్ ఎంపీ అయ్యే అవకాశమే ఉండేది కాదని సంజయ్ వ్యాఖ్యానించారు. డీఎస్పై ప్రజలకు ఉన్న అభిమానం, ప్రేమను ఓట్లుగా మలుచుకుని అరవింద్ లబ్ధి పొందారని ఆరోపించారు. గతంలో అరవింద్పై రాజకీయంగా ఎదురుదాడి చేయాలంటూ ఫోన్లు వచ్చిన విషయాన్ని సంజయ్ తన తండ్రి ధర్మపురి శ్రీనివాస్ కు చెప్పినట్లు గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్లో ఏదైనా బాధ్యత ఉంటే ఆ బాధ్యతకు అనుగుణంగా పనిచేయడం మంచిదని తన తండ్రి సూచించారని తెలిపారు. తండ్రి చెప్పిన మాటకు కట్టుబడి అప్పట్లో సంయమనం పాటించామని.. అంతమాత్రాన తమను చేతకాని వాళ్లుగా భావించవద్దని హెచ్చరించారు. సిఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ నుంచి తనకు స్పష్టమైన ఆదేశాలు వచ్చి, పార్టీ బాధ్యతలు అప్పగిస్తే తన రాజకీయ కార్యాచరణ ఎలా ఉంటుందో నిజామాబాద్ ప్రజలు చూస్తారని ఆయన అన్నారు. నిజామాబాద్ లో కాంగ్రెస్ కోసం కార్యకర్తలు ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్నారని, అవసరమైతే రక్తం చిందించైనా పార్టీ జెండాను నిలబెట్టారని అన్నారు. ధర్మపురి అరవింద్ రెండుసార్లు ఎంపీగా గెలిచారని, కానీ ఆ రెండు పర్యాయాల్లో నిజామాబాద్ ప్రజలకు చేసిన మేలు ఏమిటో ప్రజలకు వివరించాలని సంజయ్ డిమాండ్ చేశారు. ఎంపీగా రెండు అవకాశాలు ఇచ్చిన ప్రజలకు ఏం చేశారో చెప్పకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. "అరవింద్ రాజకీయంగా ఎలా వచ్చారో మాకు తెలుసు..కాంగ్రెస్ కార్యకర్తలు ఎలా పోరాడారో కూడా మాకు తెలుసు. అధిష్ఠానం బాధ్యత అప్పగిస్తే నిజామాబాద్ లో కాంగ్రెస్ సత్తా ఏంటో చూపిస్తాం. అప్పుడు రాజకీయ ఆట ఎలా ఉంటుందో అరవింద్ కు అర్థమవుతుంది" అని సంజయ్ ఘాటు హెచ్చరిక చేశారు.

## గడీల ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### వైభవంగా ఆలయ స్లాబ్ వేడుక,అన్నప్రసాద వితరణ

### విరాళాలు అందజేసిన వారిని ఘనంగా సత్కరించిన కమిటీ



చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 23

శ్రీగడీల ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని హనుమాన్ సేవ సమితి సభ్యులు కోరారు. బొమ్మనపల్లి గ్రామంలోని ప్రముఖ శ్రీగడీల కార్యసిద్ధి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా వేగవంతంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఆలయ స్లాబ్ నిర్మాణ కార్యక్రమాన్ని గ్రామస్తులు ,భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు .గ్రామ పుర ప్రముఖులు,ఉద్యోగస్తులు, ఉన్నత వర్గాల వారు,గ్రామ అభివృద్ధిని కాంక్షించే పలువురు ప్రముఖులు గ్రామంపై ఉన్న ప్రేమ,అభిమానాలతో ఈ పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. వారి ఆర్థిక,నైతిక సహకారంతోనే ఈ స్లాబ్ నిర్మాణం విజయవంతంగా పూర్తయిందని పలువురు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయానికి విరాళాలు అందజేసిన దాతలను శ్రీ గడీల హనుమాన్ సేవా సమితి సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్లాబ్ వేడుకను పురస్కరించుకుని ఆలయానికి తరలివచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ మన గుడి,మన ఊరు,మన సంస్కృతిని మనం రక్షించుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, శ్రీగడీల హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డా. ఎల్.ఆర్. గౌడ్ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం

### - డా. టి. వైశాలి నేతృత్వంలో 14--15 ఏళ్ల బాలికలకు ఉచిత టీకాలు

### - గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా కీలకం



ఉప్పల్, ఆగస్టు 23 (మీడియా టుడే ప్రతినిధి ప్రతినిధి): డా. ఎల్.ఆర్. గౌడ్ ఆధ్వర్యంలో శారదానగర్ బస్తీ దవాఖానలో మెడికల్ ఆఫీసర్ డా. టి. వైశాలి హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2011 ఆగస్టు 1 నుంచి 2012 ఆగస్టు 31 వరకు జన్మించిన 14--15 ఏళ్ల అర్హత కలిగిన బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు వేశారు. డా. టి. వైశాలి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ టీకాలను అర్హత కలిగిన బాలికలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వైరస్ వల్ల వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలకమని తెలిపారు. ఈ వయసులో టీకా తీసుకోవడం ద్వారా మెరుగైన రక్షణ లభిస్తుందని, హెచ్‌పీవీ వల్ల వచ్చే కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ సాదిక్, టిల్లు, రమేష్, కాలనీవాసులు, బాలికలు పాల్గొన్నారు.

## ఒక మంచి జర్నలిస్ట్ మిత్రుడిని కోల్పోవడం బాధాకరం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 23:రామన్నపేట,ప్రతినిధి రామన్నపేట ఆంధ్రజ్యోతి దినపత్రిక సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇబ్రహీం తో నాకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని సిపిఐ(ఎం) పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు ఆదివారం ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఇబ్రహీం అనారోగ్యం కారణంతో మరణించారన్న వార్త అలస్యంగా తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని నేను రామన్నపేట డివిజన్ సిపిఐ (ఎం) పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నప్పటి నుండి నాకు ఇబ్రహీం సుపరిచితుడని అనేక రకాల ప్రజా సమస్యల వార్తలను ఆయన ప్రచురించారని ఆయన తెలిపారు. ఆయన మరణం జిల్లా పాత్రికేయ రంగానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో నిబద్ధతతో పని చేశారని, ఒకరు వార్తా అంశము ఆయన దృష్టికి వచ్చిన సందర్భంలో దానిని అనేక కోణాలలో సంబంధిత వ్యక్తులను సంప్రదించి నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాసేవారని ఆయన తెలిపారు. ఒక మంచి జర్నలిస్టు మిత్రుని కోల్పోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.

## అచ్చంపేట పట్టణంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 23): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో అర్హులైన లబ్ధిదారులకురేషన్ కార్డులను టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలుకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో పాటు అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని,ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ప్రజల సంక్షేమమే లక్ష్యం -- పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మరియు తాసిల్దారు , రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు , కార్యకర్తలు రేషన్ డీలర్ లు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మేకపోతుల సత్తమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



తొర్రూర్,ఆగస్ట్ 23 (మీడియా టుడే) మండలంలోని చెర్లపాలెం గ్రామంలో మేకపోతుల సత్తమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై, సత్తమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్తమ్మ తో ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్తమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ ఉపసర్పంచ్ జినుగా రవీందర్ రెడ్డి, 3వ వార్డు సభ్యులు పులుగుజ్జ యాకయ్య, 7వ వార్డు సభ్యులు ధర్మారపు అలివేలు--సుధాకర్,6వ వార్డు సభ్యులు నక్క యాకమ్మ-మహేందర్, 5వ వార్డు ఇంచార్జ్ ఎ సోషల్ మీడియా ఇంచార్జ్ గుండెల్లి శేఖర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ధర్మారపు రమేష్ తదితరులు పాల్గొని సత్తమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు

## బిజెపీకిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన మురళీనిఅభినందిస్తున్ననాయకులు

**నేలకొండపల్లిఆగస్టు23 మీడియా టుడే ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చాఖమ్మంజిల్లాఉపాధ్యక్షుడిగా నియవి ంతులైన బెల్లం మురడినిఅభినందిస్తున్న బిజెపినాయకులు. ఆదివారం కూసుమంచి మండల పరిధిలోని కేకాపురం గ్రామంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశ అనంతరంనూతనంగా నియమితులైన కిసాన్ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంమురళినిఅభినందించారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్. నున్న రవికుమార్. జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకుడువార్డ్ మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి, నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడుకోటిహనుమంతరావు, బద్దం వెంకటరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్మకూరు(ఎం)మండలకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన అధ్యక్షులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘన సన్మాన శుభాకాంక్షలు

**మీడియా టుడే, ఆగస్టు23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జాంగీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాస మురళి రెడ్డి లను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ- శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిటిసి దిగోజు నరసింహచారి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు నాగం లక్ష్మారెడ్డి, నోముల యాదగిరి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొంగరి విద్యాసాగర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వరల్డ్ రికార్డ్ కరాటే పోటీల్లో సత్తా చాటేనా హెచ్డి కాన్వెంట్ విద్యార్థులు

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 23):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని కాన్వెంట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి వరల్డ్ రికార్డు కరాటే పోటీల్లో సత్తా చాటాడు. హైదరాబాద్లో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్పీడ్ కిక్కింగ్, స్పీడ్ పంచింగ్ పోటీల్లో అచ్చంపేటకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. అమికబుల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోటీల్లో మాస్టర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థి గడ్డం అనుదీప్ యాదవ్ అండ్ టీమ్ పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. 90 సెకన్లలో 100 ఆల్టర్నేట్ లెగ్ రౌండ్ హౌస్ కిక్స్, 200 పంచ్ల విభాగాల్లో సత్తా చాటారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ


**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 23):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,డీసీసీ అధ్యక్షులుడ అచ్చంపేట ఏమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 15 న రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చేపట్టడం జరిగిందని,ఈ స్మార్ట్ రేషన్ కార్డ్ ఏటీఎం కార్డు సైజులో అత్యధిక క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుందని,ఈ పాత రేషన్ కార్డు బదులుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు వాటర్ ప్రూఫ్ కార్డులను కలిగి ఉంటుందని. ఈ కార్డు భద్రత ఫీచర్లలో 9 రకాల సెక్యూరిటీ ఫీచర్లను కలిగి ఉంటుందని,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ యొక్క కుటుంబ సభ్యులకు రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు,ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అప్లై చేసుకున్న వెంటనే సంబంధిత అధికారి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని. ఈ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మేనిఫెస్టోలో సన్న బియ్యం పథకం హామీ పెట్టడం జరిగింది. అందులో భాగంగానే ప్రజా ప్రభుత్వ పాలన ఏర్పడిన తర్వాత ఈ సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరిగిందనిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నమెంట్ సంక్షేమ పథకాలలో రేషన్ కార్డులలో పేర్లు లేక ఆ సంక్షేమ పథకాలు ఆగిపోయే సందర్భాలు చాలా ఉన్నాయి అలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రజా ప్రభుత్వం అందరికీ స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రతి కుటుంబం పెద్ద కొడుకు లాగా భావించుకుంటూ వారు పెట్టిన సన్నబియ్యం పథకం గురించి ప్రతి పేదవాడు మూడు పూటలా ధనిక, పేద,అని తేడా లేకుండా అందరూ కడుపునిండా ఆనందంతో అన్నము తినడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు,రేషన్ కార్డు డీలర్లు, రేషన్ కార్డ్ లబ్ధిదారులు,వివిధ శాఖ అధికారులు,ప్రజలు,మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## రక్తకణాలు దానం చేసిన బాబుజాన్

**జగిత్యాల-మీడియా టుడే-ఆగస్టు 23:**




జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో భూమక్క అనే పెషేంట్ కు చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తకణాలు కావాలని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలుపగా మహ్మద్ బాబుజాన్ స్పందించి ఆదివారం బ్లడ్ బ్యాంకుకి వెళ్లి రక్తకణాలు దానం చేశారు. రక్తం, ప్లాస్మా, రక్తకణాలు అన్ని కలిపి ఇప్పటికి 103వ సారి దానం చేసిన బాబుజాన్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తాజ్‌పూర్‌లో ఘనంగా బోనాల పండుగ

**మీడియా టుడే,ఆగష్టు 23/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల శిగలతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించుకుని, తలపై బోనాలతో ఊరేగింపుగా గ్రామంలోని గ్రామదేవతల ఆలయాల వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఎలాంటి కష్టాలు, అనారోగ్యాలు లేకుండా ప్రశాంత వాతావరణం నెలకొనాలని భక్తులు కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తోందని, ప్రతి ఏటా గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల నృత్యాలతో తాజ్‌పూర్ గ్రామంలో పండుగ సందడి నెలకొంది. భక్తిశ్రద్ధలతో సాగిన బోనాల వేడుకలు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కే గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కేహైమద్ మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన వెంకటేష్ గౌడ్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 23 :**



తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బిజెపి నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ మండల కేంద్రంలో ఉన్నటువంటి చిట్టాపూర్ గ్రామంలో లింగన్న పాటిల్ కుమారుడు వెంకటేష్ గౌడ్ సంఘం సభ్యులకు రేణుక ఎల్లమ్మ గుడి కోసం తన సొంత స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలియజేశారు. వెంకటేష్ కి రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలని సంఘ సభ్యులు ప్రజలు అందరూ కోరుకున్నారు. అదేవిధంగా ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉండాలని గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

## భూ నిర్వాసితుల అండగా సిపిఎం

**బలవంతపు భూసేకరణ ఆపాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వీ.పర్వతాలు**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం అనంతవరం గ్రామంలో ఉమామహేశ్వర రిజర్వాయర్లు భూములు కోల్పోతున్న భూనిర్వాసితులచే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు భూ నిర్వాసితులు అవుతున్న వేళలో ప్రభుత్వము వారి యొక్క హక్కులను కాలరాసే విధంగా గ్రామసభలునిర్వహించకుండా బలవంతపు సేకరణ చేయడం తగదని ఈ రిజర్వాయర్ డిజైన్ మార్చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు తెగిపోయిన చెరువు రామగిరి దగ్గర ప్రభుత్వం 1200 ఎకరాల భూమి ఉంది రిజర్వాయర్ అక్కడ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్, నరసింహ, మండల కార్యదర్శి శంకర్ నాయక్, నాయకులు లాల్ మమ్మద్, ఆంజనేయులు, శ్రావణ్ కుమార్, కృష్ణయ్య, బాలరాజు, అనంతవరం డిప్యూటీ సర్పంచు శివశంకర్, రాజేషు, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**జిల్లా కో-కన్వీనర్‌గా బరిగె నర్సింలు ముదిరాజ్**

**జగదేవ్ పూర్ : ఆగష్టు23, (మీడియా టుడే)**



జగదేవ్‌పూర్: ముదిరాజ్ జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని సిద్దిపేట జిల్లా ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం కో-కన్వీనర్ బరిగె నర్సింలు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ ముదిరాజ్ భవన్‌లో జరిగిన సమావేశంలో చాట్లపల్లి గ్రామానికి చెందిన బరిగె నర్సింలును జిల్లా కో-కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. తనకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు నర్సింలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 23:**

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణానికి చెందిన మోర వందన-అజయ్, మోర సోనీ-విజయ్, భోగ రాజన్నల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కల నెరవేర్చేందుకు... పేదల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాయికల్ పట్టణం అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హన్మండ్లు, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం రాజేందర్, రవీందర్ రావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, పురుషోత్తం, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మురళి, డా. సుమన్, అచ్యుత్ రావు, మచ్చ శేఖర్, మోర రామ్మూర్తి రాజేష్ , శివ, ముఖీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉడిమిళ్ల గ్రామంలో గుప్త నిధుల తవ్వకాల కలకలం

**తవ్వకాల్లో వజ్రాలు లభించాయంటూ వైరల్ ప్రచారం**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉమ్మడి అమ్రాబాద్ మండలం ఉడిమిళ్ల గ్రామంలో గుప్తనిధుల తవ్వకాల కలకలం రేపాయి. తవ్వకాల్లో వజ్రాలు లభించాయంటూ వాట్సాప్ గ్రూపుల్లో ఫోటోలు వైరల్ అవుతున్న నేపథ్యంలోవజ్రాలను పలువురికి విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ ప్రచారం. వైరల్ అవుతున్నవి నిజమైన వజ్రాలేనా..? అనే అనుమానాలు సందేహాలు రేకెత్తిస్తున్నాయి. వజ్రాలు ఎవరి వద్ద ఉన్నాయి..? ఎవరు విక్రయిస్తున్నారు..? అనే ప్రశ్నలు. పలువురులో ఆందోళన కలుగుతుంది. వజ్రాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తుల డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై గ్రామంలో కలకలం రేగడంతో రెవెన్యూ అధికారులు పోలీసులు అటల్ శాఖ అధికారులు రంగాల్లోకి దిగి విచారిస్తున్నారు అవి అసలైన వజ్రాలేనా అనే కోణంలో విచారణ చేపట్టారు. గత మే నెలలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం వారిని గుర్తించి పట్టుకుని పోలీసులు రిమాండ్ తరలించారు.

## ఆర్మూర్ లో అత్యంత వైభవంగా జెండా బాలాజీ ఊరేగింపు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 23 :**



ఆర్మూర్ పట్టణంలో జెండా బాలాజీ ఆలయంలో జండా జాతర మరియు ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించి ఊరేగింపు ప్రతిష్టించిన జెండాను పట్టణ పుర వీధుల గుండా అంకాపూర్ గ్రామ శివారు వరకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణతో ఊరేగింపులో పట్టణ వీధులన్నీ ఏడుకొండల వెంకన్న స్వామి గోవింద నామస్మరణతో మారుమోగినాయి పూర్వీకుల ఆచారం ప్రకారం ఈ జండా జాతర మరియు పూజలను సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి ఆలయ అర్చకులు కన్నుల పండువగా జరుపుతారు. భక్తులు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు చేసి అంకాపూర్ గ్రామస్తులకు జెండాను అందజేస్తారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో సర్వ సమాజ్ మరియు తదితర కులాల సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీరామ హృదయ కళాశాల శోభాయాత్ర

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 23):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అచ్చంపేట మండలం ఆయినోల్ గ్రామంలో శనివారం సాయంత్రం శ్రీరామ హృదయ కలశ శోభాయాత్ర నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం ఐనోల్ గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమై గ్రామం వీధుల గుండా భజన కార్యక్రమాలతో భక్తిప్రపత్తులతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి గుడికి చేరుకొని ఆంజనేయ స్వామి దేవాలయంలో కలశాన్ని స్థాపించి దేవాలయ అర్చకులు శ్రీమాన్ వెంకటరమణ శర్మ కలశానికి పూజ కార్యక్రమం నిర్వహించి తదుపరి భక్తుల అందరి చేత పిడికెడు బియ్యాన్ని కలశం నందు వేయించారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా శ్రీరామ హృదయ కలశ . సమన్వయ కర్త పాపిశె ట్టిఅశోక్ కుమార్ . అచ్చంపేట మండలం సమన్వయకర్త బైరు శ్రీనివాసులు, ఐనోల్ గ్రామ. సభావత్ శంకర్ నాయక్, సర్పంచ్,ఉప సర్పంచ్ కొట్టెం మధు,శ్రీరామ హృదయ సమన్వయ కమిటీ సభ్యులు. సభావట్ సీతారాం . సభావత్ ఆంజనేయులు నాయక్ పర్వత రెడ్డి.దాసరి బుచ్చిరెడ్డి, కొత్ర సత్యనారాయణ తిరుపతయ్య. లక్ష్మయ్యలు. కొట్టం ఆంజనేయులు. సుధాకర్. అయినవోలు. గ్రామ భక్తులు చాలామంది ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 23:**



రాయికల్ పట్టణంలో శ్రీ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోన్నారు. ఇందులో అధ్యక్షులుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను, సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు, మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ, గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు ఆకు నర్సయ్య, రేగొండ వంశీకృష్ణ, నరంశెట్టి మనోజ్, కట్టెకోల రాజుకుమార్, సుంటిగికర్ భరత్, వాసం ఫణిదర్, సిరిపురం రవి, సంగ రాము, వాసం అరుణ్, తోట అన్వేష్, రాడం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్, ముంజ సుజిత్, మాచర్ల మారుతి, బొమ్మకంటి నవీన్, ఎలిగేటి ఆనంద్, సాంబార్ శ్రీధర్, సాంబార్ రంజిత్, రాచకొండ సురేష్, అంకం శ్రీకర్ లను ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి సిల్వర్ జూబ్లీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.





## బాధిత విద్యార్థికీ అండగా పాఠశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థులు

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 23:**

రాయికల్ పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన తేల్ల విశాల్ గత ఏడాది విశ్వశాంతి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. దినసరి కూలీ అయిన తండ్రికి తోడుగా విశాల్ కూడా పనులకు వెళ్తుండేవాడు. గత సోమవారం పనిలో ఉండగా ప్రమాదవశాత్తు గోడ విశాల్‌పై కూలిపడటంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే అతడిని కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న విశ్వశాంతి పాఠశాల నిర్వాహకులు మచ్చ గంగాధర్-లలిత వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే 2000-01 విద్యా సంవత్సర పూర్వ విద్యార్థులు రూ.12 వేలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు రూ.10 వేలు సేకరించి విశాల్ కుటుంబ సభ్యులకు అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో కాలనీవాసులు సైతం విశాల్ చికిత్స కోసం విరాళాలు సేకరిస్తూ అండగా నిలుస్తున్నారు. విశాల్ వైద్య చికిత్సకు దాతలు, మానవతా హృదయాలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. 8008192221 నంబర్‌కు ఫోన్‌పే ద్వారా ఆర్థిక సహాయం అందించి వైద్యానికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.



## నిధులు మంజూరు చేయాలని వినతి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 23:**

రాయికల్ పట్టణం శివాజీ గోనె రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని, హాల్ కు రోడ్డు నిర్మాణం...వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరుకు కృషి



నయనతార 'మూకుతి అమ్మన్ 2'లో విలన్‌గా రెజీనా..

# రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో క్రేజీ సీక్వెల్!





కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో 'మూకుతి అమ్మన్ 2' ఒకటి. 2020లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న దైవభక్తి, ఫాంటసీ అంశాలతో తెరకెక్కిన 'మూకుతి అమ్మన్' సినిమాకు ఇది సీక్వెల్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తొలి భాగానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, రెండో భాగాన్ని ప్రముఖ నటుడు, దర్శకుడు సుందర్ సి తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ భారీ చిత్రంలో ప్రముఖ నటి రెజీనా కసాండ్రా కీలక పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.

అంతేకాదు, ఆమె ఈ సినిమాలో ప్రతినా యక పాత్రలో కనిపించబోతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ పాత్ర కోసం దర్శకుడు సుందర్ సి ప్రత్యేకంగా ఓ శక్తివంతమైన క్యారెక్టర్‌ను డిజైన్ చేసినట్లు సమాచారం. రెజీనాను ఇప్పటివరకు ప్రేక్షకులు చూడని విధంగా, సరికొత్త లుక్‌లో ఈ సినిమాలో చూపించనున్నారట. నయనతారకు దీటుగా సాగే ఈ పాత్ర కథలో అత్యంత కీలకంగా ఉండబోతుందని టాక్. దీంతో 'మూకుతి అమ్మన్ 2'లో నయనతార వర్సెస్ రెజీనా పోరాటం ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో పెరిగింది. ఈ సినిమాను ప్రముఖ తమిళ నిర్మాత డాక్టర్ ఇషారి కె. గణేష్ తన వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. 'మూకుతి అమ్మన్ 2'ను రూ.100 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. తొలి భాగంతో పోలిస్తే రెండో భాగంలో విజువల్ ఎఫెక్ట్స్, ఫాంటసీ అంశాలు, యాక్షన్ సన్నివేశాలను మరింత భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. సుందర్ సి ఇప్పటికే 'అరణ్మనై' హారర్-కామెడీ ఫ్రాంచైజ్‌తో భారీ విజయాలు అందుకున్నారు. ఫాంటసీ, హారర్, కామెడీ, విజువల్ ఎలిమెంట్స్‌ను ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కించడంలో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఇప్పుడు 'మూకుతి అమ్మన్ 2'ను కూడా అదే స్థాయిలో భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారని సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. థియేట్రికల్ విడుదల తర్వాత స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక జియోహాట్‌స్టార్ భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. సినిమా ఫుటేజ్ చూసిన తర్వాతే ఈ డీల్ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఓటీటీ ఒప్పందానికి సంబంధించిన ఆర్థిక వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయినప్పటికీ, సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కులకు ఇంతటి క్రేజ్ రావడం 'మూకుతి అమ్మన్ 2'పై ఉన్న అంచనాలకు నిదర్శనంగా భావిస్తున్నారు.

# బన్నీ స్టైల్ కాపీ కొట్టా

'ప్రేమలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మలయాళీ బ్యూటీ మమిత బైజూ. వరుస అవకాశాలు అందుకుంటూ సక్సెస్ రేస్‌లో దూసుకుపోతున్నది. తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో యూత్‌ని ఫిదా చేసిన ఈ అమ్మడు నటించిన డ్యూడ్, జననాయగన్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి కలెక్షన్లు రాబట్టాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ సూర్యతో కలిసి 'విశ్వనాథ్ అండ్ సన్స్'లో నటించింది. ఈ సందర్భంగా అమ్మకుట్టి పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి... మాది కేరళంలోని కొట్టాయం. నాన్న డాక్టర్. అన్నయ్య రాష్ట్రస్థాయి క్రికెటర్. నా జీవితంలో ముఖ్యమైన నిర్ణయాలన్నీ మా అన్నయ్యే తీసుకుంటాడు. నాకొచ్చే లవ్ ప్రపోజల్స్‌ను డీల్ చేయడంతో పాటు నాకొచ్చే పెండ్లి సంబంధాల్లోనూ ఆయన నిర్ణయమే ఫైనల్. నా తొలి సినిమా 'సర్వోపరి పాలక్కారన్' అయినా, నాకంటూ గుర్తింపు తెచ్చింది మాత్రం ప్రేమలు చిత్రమే. దాదాపు రూ.100 కోట్లకు పైగా వసూళ్లను సాధించడంతో పాటు నా కెరీర్‌ని మలుపు తిప్పిన సినిమా ఇది. మలయాళి సినిమానే అయినా ఎక్కువ భాగం షూటింగ్ హైదరాబాద్‌లోనే చిత్రీకరించారు. అందుకే తెలుగు ప్రేక్షకులు దీన్ని ఎంతో ఆదరించారు. నేను అల్లు అర్జున్‌కు పెద్ద ఫ్యాన్‌ని. ఆయన నటించిన ఇద్దరమ్మాయిలు సినిమా అంటే నాకెంతో ఇష్టం. ఆ సినిమాలో బన్నీ ఉపయోగించిన వాచ్, ధరించిన టీషర్ట్స్, ఆయన్‌స్టైల్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆయన మీదున్న అభిమానంతో ఆ స్టైల్‌ను కాపీ చేస్తుంటాను. ఇక కర సినిమా కోసం ధనుష్ ఎంతో కష్టపడ్డాడు. స్టార్ హీరో సూర్యతో కలిసి ప్రధాన పాత్రలో నటించడం గొప్ప అవకాశంగా భావిస్తాను. సామాజిక మాధ్యమాల్లో విచ్చలవిడితనం ఎక్కువైపోయింది. సెలెబ్రిటీ అనే కారణంతో నేను అడపాదడపాగా సోషల్‌మీడియాలో ఉండేదాన్ని. ప్రస్తుతం సోషల్‌మీడియాతో వచ్చే పబ్లిసిటీ కంటే మానసిక ప్రశాంతతకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. అది ఆచరణలో పెడుతున్నాను కూడా. ఇక నా సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు మా పీఆర్ టీమ్ అందిస్తారు. ఒక్క సినిమా వెనుక ఎంతోమంది కష్టం దాగుంటుంది. అది ఎప్పుడూ వృథా కాకూడదన్నది నా భావన. జన నాయగన్ లీకైన విషయం తొలుత నమ్మలేదు. సోషల్ మీడియాలో వినిపించేవన్నీ వాస్తవాలు కావని కొట్టిపారేశాను. ఉద్దేశపూర్వకంగా కొందరు ప్రచారం చేస్తున్నారనుకున్నా. కానీ, దురదృష్టవశాత్తు అదే నిజమైంది.

# దుమ్ములేసి పోద్ది చూడు జాతరా..



వివేక్ దండు, సంగీర్తన విపిన్ జంటగా నటిస్తున్న చిత్రం 'పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్'. గ్రామీణ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రానికి సి.హెచ్.రవికిషోర్ దర్శకత్వం వహిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని సినిమాలోని తొలిపాట 'మెగాసాంగ్'ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలో హీరో మెగా క్రామేడ్స్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కనిపించనున్నారు. ఫ్యాన్స్ చెప్పే స్లోగన్స్ కలబోతగా ఈ పాటను రూపొందించారు. 'బాసుకు దండేసి బొట్టుపెట్టరా, దుమ్ము లేసి పోద్ది చూడు జాతరా' వంటి లైన్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎల్.రాజా, నిర్మాత: పి.వివేకానంద్ వర్మ.

# 'సహా'.. ఓ భావోద్వేగ ప్రయాణం



రిలీజ్ డేట్ పోస్టర్‌లో హీరోహీరోయిన్లు శివకుమార్ కాసారం, శ్వేతా లక్ష్మణ్ మెట్రో రైల్‌లో ప్రయాణిస్తూ ఆత్మీయంగా కనిపిస్తున్నారు. వీరిద్దరి పాత్రల మధ్య ఉన్న ప్రేమబంధాన్ని ఆవిష్కరించేలా ఈ స్టిల్ ఉన్నది. ప్రేమ, అనుబంధాలు, జ్ఞాపకాలు,

శివకుమార్ కాసారం, శ్వేతా లక్ష్మణ్ ప్రధాన పాత్రలు పోషించిన ఎమోషనల్ డ్రామా 'సహా'(లైఫ్ ఆఫ్ సంజు). నిశాంత్ దోటి దర్శకుడు. తేజ వెల్పుచర్ల నిర్మాత. సెప్టెంబర్ 4న థియేటర్లలో సినిమా విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ శనివారం మేకర్స్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన భావోద్వేగాల సంఘర్షణల చుట్టూ సాగే ఎమోషనల్ డ్రామా ఈ సినిమా అని మేకర్స్ తెలిపారు. వ్రజనా పాండ్యా, మహిపాల్, అప్పాజీ, భారతీ, మేఘన, తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: కరుణాకర్.కె, సంగీతం: శేఖర్‌చంద్ర, నిర్మాణం: సుమైరా స్టూడియోస్.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103